



visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com






సంపుటి 17 | సంచిక 197

ఆదివారం | 16 జూన్ 2024 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. దశమి రా.2.50, హస్త ఉ.10.10, వర్జ్యం రా.6.58 నుంచి 8.44 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు

## జీ7 సదస్సులో మోడీ

# బిజీ బిజీ

● సాంకేతికతలపై గుత్తాధిపత్యం వద్దు ● జీ7 అనుబంధ సదస్సులో ప్రధాని మోడీ ● మళ్లీ మెలోడీ మూమెంట్ మోడీ, మెలోనీ మరో సెల్ఫీ వైరల్





ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సెల్ఫీ దిగారు. మెలోడీ పేరుతో ఆ ఫొటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి వీరిద్దరూ స్వీయ చిత్రం తీసుకున్నారు. దీంతో ఈ మెలోడీ మూమెంట్ మళ్లీ ట్రెండింగ్‌గా మారింది. ఇటలీ లోని అపులియా వేదికగా జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రధాని మోదీకి ఇటలీ ప్రధాని మెలోనీ నమస్తే అంటూ సాదర స్వాగతం పలికారు.
కొద్ది సేపు వీరిద్దరూ ముచ్చటించుకున్నారు.

వివరాలు-6లో

## 18న వారణాసికి ప్రధాని మోడీ

● ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి సొంత నియోజకవర్గానికి ● అక్కడే 17వ విడత పీఎం-కిసాన్ పథకం నిధులు విడుదల ● కృషి సఖి సభ్యులకు సర్టిఫికెట్ల ప్రదానం



వివరాలు-6లో

## నీట్ పేపర్ లీకేజీకి

# రూ.30 లక్షలు!

● నీట్ యూజీ ప్రవేశ పరీక్ష 2024లో అవకతవకలు ● నీట్ దర్యాప్తులో సంచలన విషయాలు ● ఎలాంటి అక్రమాలు జరగలేదంటున్న కేంద్రం , నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ




6 లో

దేశంలో ఉన్న వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన నీట్ యూజీ ప్రవేశ పరీక్ష 2024 లో అక్రమాలు జరిగాయంటూ వెల్లువెత్తుతున్న ఆరోపణలతో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెల్లడి అవుతున్నాయి.

## బీఆర్ఎస్‌ను వదలని కష్టాలు

● గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి ●కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ వేగవంతం ● కేసీఆర్, హరీష్‌లకు కమిషన్ బిగ్ షాక్? ● నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని కోమటిరెడ్డి వ్యాఖ్య



6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## త్వరలో మంత్రివర్గ

# విస్తరణ

● మంత్రి పదవిపై ఆశావహుల ప్రయత్నాలు ● ప్రస్తుతం మంత్రి వర్గంలో 12 మంది, మరో ఆరుగురికి అవకాశం



6 లో

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌కు మెజారిటీ స్థానాలు అందించేందుకు తీవ్రంగా కష్టపడ్డ సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు మరో టాస్క్. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 8 సీట్లు దక్కిన సంగతి తెలిసిందే. దీంతో డబుల్ డిజిట్ సీట్లను గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ రేవంత్‌పైన కాస్త అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఎన్నికల హడావుడి నుంచి బయటపడ్డ రేవంత్ ఇక ప్రభుత్వంపై, రాష్ట్రంలో పార్టీపై ఫోకస్ పెట్టారు.

## నాకు, ప్రజలకు మధ్య

# అడ్డుగోడలు వద్దు

● పార్టీ కార్యాలయంలో బార్కేడింగ్ ఏర్పాటు చేయటంపై ఆగ్రహం ● అసెంబ్లీ సమావేశాలు ఎప్పటి నుంచి నిర్వహించేది త్వరలోనే నిర్ణయిస్తా ● ఇక నుంచి తరచూ పార్టీ కార్యాలయానికి వస్తా... కార్యకర్తలను కలుస్తా ● ఏపీ సీఎం చంద్రబాబు



వివరాలు-2లో

అంతా ఇంతే!




పొరపాటు కాదు, అది మనకు గ్రహపాటు

## ఇకపై పారదర్శకంగా

# ఉపాధ్యాయుల బదిలీలు

● పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
● వైకాపా ప్రభుత్వం పంపిణీ చేయని సైకిళ్ల వివరాలు ఇవ్వండి
● ఎన్ని పాఠశాలలు మూతపడటానికి కారణాలను తెలపండి
● విద్యాశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి నారా లోకేష్

ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఫేజ్-2, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు.



2 లో

## కేసీఆర్ వివరణ అహంకార పూరిత వైఖరికి నిదర్శనం



2 లో

● కేసీఆర్ ఆ కమిషన్‌నే అవమానించేలా లేఖ రాయడం సరికాదు ● కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు

విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ చేస్తున్న జస్టిస్ నర్సింహరెడ్డిని అవమానించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాతపూర్వకంగా ఇచ్చిన వివరణ ఆయన అహంకార పూరిత వైఖరికి నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు.

## వైసీపీ హయాంలో

# మహిళలకు రక్షణ కరువు

● శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో పూజలు ● ఏపీలో శాంతిభద్రతలు, మహిళల రక్షణ విషయంలో ఆశీస్సులు కావాలని కోరుకున్నా ● హోమ్ మంత్రి వంగలపూడి అనిత

ఏపీలో శాంతిభద్రతలు, మహిళల రక్షణ విషయంలో శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు కావాలని కోరుకున్నానని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నానని.. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచి హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్వామి వారిని దర్శించుకున్నానని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధైర్యాన్ని, మంచి పరిపాలన అందించే విధంగా స్వామి వారిని కోరుకున్నానని తెలిపారు.



2 లో



## కేసీఆర్ వివరణ అహంకార పూరిత వైఖరికి నిదర్శనం : బండి సంజయ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:. విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ చేస్తున్న జస్టిస్ నర్సింహారెడ్డిని అవమానించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాతపూర్వకంగా ఇచ్చిన వివరణ ఆయన అహంకార పూరిత వైఖరికి నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ కి రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా నియమి ంచిన కమిషన్ కు కనీస గౌరవం ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేకపోవడం సిగ్గు చేటు. చీఫ్ జస్టిస్ గా పనిచేసిన నర్సింహారెడ్డి విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై విచారణ చేస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేస్తే.. వాస్తవాలను ముందుంచాల్సిన కేసీఆర్ ఆ కమిషన్ నే అవమానించేలా లేఖ రాయడం క్షమించరానిది. తెలంగాణ ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఛీ కొట్టి ఓడించినా కేసీఆర్ లో అహంకారం తగ్గలేదు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ను ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్న కేసీఆర్ వాదనలో పస ఉంటే న్యాయస్థానానికి ఎందుకు వెళ్లలేదు? కోర్టులో తన వాదనలను ఎందుకు విన్పించలేదు? విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అనేక అక్రమాలపై జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ తన దృష్టికి వచ్చిన సమాచారం ఆధారంగా వివిధ రూపాల్లో క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తుంది. దీనిని తప్పుపట్టడం హాస్యా స్పదం. అని తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ) నిర్ణయా లను జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఇంతవరకు ఎక్కడా ప్రశ్నించలేదని.. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, దాని ఆధారంగా జరిగిన అనేక అవినీతి, అక్రమాలపైనే విచారణ జరుపుతోందే తప్ప ఈఆర్సీ పై కాదని బండి సంజయ్ ప్రకటన పేర్కొన్నారు.

## నాకు, ప్రజలకు మధ్య

# అడ్డుగోడలు వద్దు



- పార్టీ కార్యాలయంలో బార్కేడింగ్ ఏర్పాటు చేయటంపై ఆగ్రహం
- అసెంబ్లీ సమావేశాలు ఎప్పటి నుంచీ నిర్వహించేది త్వరలోనే నిర్ణయిస్తా
- ఇక నుంచి తరచూ పార్టీ కార్యాలయానికి వస్తా... కార్యకర్తలను కలుస్తా
- ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా చంద్రబాబు టీడీపీ కేంద్ర కార్యాలయానికి విచ్చేశారు. సీఎం చంద్రబాబుని కలిసేందుకు పెద్దఎత్తున పార్టీ కార్యాలయానికి టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, నేతలు ఎన్టీఆర్ భవన్ వద్దకు రావడంతో పరిసర ప్రాంతాల వద్ద సందడి నెలకొంది. జై చంద్రబాబు, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పలువురు నేతలు సీఎంకు పూల బొకేతో స్వాగతం పలికారు. ఇక నుంచి తరుచూ చంద్రబాబు పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం. భవిష్యత్తులో సీఎం పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లనున్నారని తెలుస్తోంది. జిల్లాలోని పార్టీ కార్యాలయాలను సైతం సందర్శించాలని మంత్రులు, నేతలను ఇదివరకే సీఎం చంద్రబాబు ఆదేశించా. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పోలీసులు ఇనుప గ్రిల్స్ తో బార్కేడింగ్ ఏర్పాటు చేయగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బార్కేడింగ్ చూసి పాత ప్రభుత్వ విధాన హ్యాగ్ ఓవర్ వీడాలంటూ పోలీసులతో గట్టిగా చెప్పారు. ఇన్నేళ్లు కార్యకర్తల్ని కలుస్తూ వచ్చానని, ఎప్పుడూ లేని వ్యవస్థ ఇప్పుడెందుకు పెట్టారని సీఎం ప్రశ్నించారు. పార్టీ శ్రేణులకు, తనకు అడ్డుగోడలు తెచ్చే చర్యలు ఉపేక్షించనని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లూ మీ భద్రతా సాయంతోనే పార్టీ కార్యాలయం నడపలేదనే విషయాన్ని గుర్తించాలని ముఖ్యమంత్రి అన్నారు. తనకు, ప్రజలకు మధ్య ఎలాంటి అడ్డుగోడలు ఉండటానికి వీల్లేదన్నారు సీఎం చంద్రబాబు. ప్రజల నుంచి వారి సమస్యల వినతుల స్వీకరణకు ప్రత్యేక ఆలోచన చేస్తున్నామన్నారు. వినతుల స్వీకరణకు పద్ధతిలో ఏర్పాటు చేయాలో అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. సచివాలయంలోనే వినతులు స్వీకరణ ఎలా ఉంటుందో ఆలోచిస్తున్నామన్నారు. ప్రజా వినతులు స్వీకరణకు వీలైనంత ఎక్కువ సమయం కేటాయిస్తామన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్దుష్ట సమయం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజావేదిక ఉండి ఉంటే వినతులు స్వీకరణకు అనువుగా ఉండేది, కానీ జగన్ ప్రజా వేదికను కూల్చి వేశాడని మండిపడ్డారు. ప్రజా వేదిక గుర్తులు విధ్వంస పాలనకు ప్రతీకగా అలానే ఉంటాయన్నారు. ఆ శిథిలాలను తొలగించమన్నారు. త్వరలోనే క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రారంభిస్తానని.. పోలవరంతోనే తన క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభమవుతాయన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎప్పటి నుంచీ నిర్వహించేది త్వరలోనే నిర్ణయిస్తామన్నారు. సచివాలయానికి రాకపోకలు కోసం రవాణా, ఇతర్రతా వెసులుబాటు లన్నీ అందుబాటులోకి తెస్తామన్నారు.

## నామినేటెడ్ పదవులపై బాబు ఫోకస్

- పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి నామినేటెడ్ పదవులు
- గతంలో మాదిరిగా జాప్యం చేయకుండా భర్తీ
- టెలీ కాన్ఫరెన్సులో ముఖ్య నేతలకు చంద్రబాబు స్పష్టీకరణ



అమరావతి : నామినేటెడ్ పదవుల భర్తీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి నామినేటెడ్ పదవులిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా జాప్యం చేయకుండా నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని ఆయన భావిస్తున్నారు. పార్టీ ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో జరిపిన టెలీ కాన్ఫరెన్సులో చంద్రబాబు స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. కూటమి విజయాన్ని కార్యకర్తలకు అంకితం చేసినట్లు టెలీ కాన్ఫరెన్సులో చంద్రబాబు పేర్కొన్నారు. ఘన విజయానికి కారణమైన కార్యకర్తల రుణం తీర్చుకుంటామన్నారు. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ జరుగుతుందన్నారు. ఎవరు ఏ మేరకు పని చేశారోననే సమాచారం పార్టీ దగ్గర ఉందన్నారు. కష్టపడిన వారికి ప్రోత్సాహం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చామని కక్ష సాధింపు చర్యలకు పాల్పడొద్దన్నారు. గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం ఖాయమన్నారు. గతంలో ఏర్పాటు చేసిన చోటే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని.. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ల వునరుద్ధరణ జరుగుతుందన్నారు. గత 20 ఏళ్లలో గెలవని సీట్లు ఇప్పుడు వచ్చాయంటే అది గాలివాటం కాదు, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని వెల్లడించారు. కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్ తో 57 శాతం ఓట్ షేర్ ను సాధించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజారిటీని మనం కాపాడుకోవాలని నేతలకు సూచించారు. కార్యకర్తలకు సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటానని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సీఐడీ విచారణకు హాజరుకానున్న యడ్యూరప్ప



- పోక్సో కేసు నమోదుపై విచారణ నిమిత్తం
- జూన్ 17వ తేదీన సిఐడి ముందు హాజరు కావాలని ఆదేశాలు
- తనపై కుట్రలకు పాల్పడుతున్నారంటూ మండిపాటు
- వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆగ్రహం
- యడ్యూరప్పను అరెస్టు చేయకుండా సీఐడీని నిలువరించిన కర్ణాటక హైకోర్టు

బెంగళూరు. తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం జూన్ 17వ తేదీన సిఐడి ముందు హాజరవుతానని బీజేపీ సీనియర్ నాయకుడు బిఎస్ యడ్యూరప్ప జూన్ 15 శనివారం తెలిపారు. తనపై కుట్రలకు పాల్పడుతున్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మాజీ సీఎం బెంగళూరులో అన్నారు. పోక్సో కేసుకు సంబంధించి యడ్యూరప్పను అరెస్టు చేయకుండా కర్ణాటక హైకోర్టు శుక్రవారం సీఐడీని నిలువరించింది. ఈ కేసును విచారిస్తున్న సీఐడీ ఎదుట జూన్ 17న హాజరుకావాలని బీజేపీ సీనియర్ నేతను కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా యడియూరప్ప మాట్లాడుతూ.. నేను ముందుగా నిర్ణయించిన కార్యక్రమం కోసం ఢిల్లీ వెళ్లాను. జూన్ 17న విచారణకు హాజరవుతానని లిఖితపూర్వకంగా తెలియజేశాను. సీఐడీ అరెస్టు నిలువుదల చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. నేను సోమవారం విచారణకు హాజరవుతున్నాను. అనవసరంగా కొందరు గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారు. నేను ఎవరినీ నిందించదలచు కోలేదు. వాస్తవం అందరికీ తెలుసని ఆయన అన్నారు. కుట్రలకు పాల్పడే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ ఏడాది మార్చి 14న బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం (పోక్సో) కింద నమోదైన కేసులో యడ్యూరప్పపై కోర్టు గురువారం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. హాజరుకాకపోవడంతో సిఐడి ప్రత్యేక దర్యాప్తు బృందం అతనిపై అరెస్ట్ వారెంట్‌ను కోరుతూ ఫస్ట్ ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఆశ్రయించింది. ఈ విషయంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.., యడ్యూరప్ప తన కుమార్తెను వేధించాడని ఆరోపించిన 17 ఏళ్ల బాలిక తల్లి ఫిర్యాదు ఆధారంగా పోక్సో చట్టం, ఐపీసీ సెక్షన్ 354 (లైంగిక వేధింపులు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న బెంగళూరు లోని డాలర్స్ కాలనీలోని తన నివాసంలో ఈ సంఘటన జరిగినిదని అభియోగం. ఈ అభియోగాన్ని యడియూరప్ప కొట్టిపారేసారు. ఈ కేసుపై తాను న్యాయపరంగా పోరాడతానని చెప్పారు. ముందస్తు బెయిల్‌ను కోరుతూ, ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆయన హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.

## బీసీల అడ్డా తెలుగుదేశం పార్టీ

- బీసీల బతుకులు మార్చేలా ఐదేళ్లూ పని చేద్దాం
- వీరంకి వెంకట గురుమూర్తితో బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ



రాష్ట్రంలోని ప్రతి బీసీ బిడ్డకు న్యాయం చేసేలా అను నిత్యం పనిచేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. విజయవాడలోని నివాసంలో సవితమ్మను బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో బీసీ సాధికార సమితి నాయకులు కలిశారు.

రాష్ట్రంలో సగానికి పైగా జనాభా బీసీలే ఉన్నప్పటికీ అన్ని రకాలుగా బీసీలు అవస్థలు పడుతున్నారు. వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చే గురుతర బాధ్యత తనకు చంద్రబాబు అందించడం అదృుష్టంగా భావిస్తున్నానని సవితమ్మ తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి బీసీకి సంక్షేమ ఫలాలు అందించి, సాధికారత దిశగా నడిపించే యజ్ఞంలో అను క్షణం అండగా ఉంటాన న్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు తొలి నుండి వెన్నెముకగా నిలిచారని, ఇప్పుడు కూడా అదే స్థాయి ఫలితాలిచ్చి ఆదరించారన్నారు. బీసీల జీవితాల్లో సమూల మార్పులు తీసుకొచ్చి ఆర్థికంగా సమాజికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో నిలపాలనే చంద్రబాబు విజన్‌కు తగ్గట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వంలో బీసీలకు దగా చేశారు. సంక్షేమ పథకాల నుండి అన్ని రకాలుగా అన్యాయం చేశారు. మన ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందని ఏ ఒక్కరూ ఆలోచించని విధంగా మేలు చేసి చూపిస్తానని సవితమ్మ తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చిన తర్వాత రాష్ట్రంలో బీసీ సంక్షేమానికి గతంలో చంద్రబాబు చేపట్టిన పనుల్ని పరిశీలించాలని, బీసీ భవన్స్ లాంటి మెరుగైన కార్యక్రమాలను వునరుద్ధరించాలని గురుమూర్తి విన్నవించారు. అదే సమయంలో ఎన్నికల మేనిఫెస్టో, బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు.

బీసీలంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. ప్రతి కులానికి, ప్రతి వర్గానికి న్యాయం చేసి బీసీలపై తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని చూపిద్దామని వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు.

బీసీ రాష్ట్ర నాయకులు బొడ్డు వేణుగోపాల్ రాష్ట్ర బిసి సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేంద్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ చేనేత నాయకులు డివి సుబ్బారావు రాష్ట్ర మేధర కన్వీనర్ ఏసుబాబు రాష్ట్ర దాసరి సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు రాష్ట్ర నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ళ తిరుమలేష్ రాష్ట్ర బట్రాజ్ సాధికార సమితి కన్వీనర్ ప్రసన్నాంజనేయరాజు ఈరోజు మంత్రి గారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

### గన్నవరం నుంచి ముంబైకి

## నూతన విమాన సర్వీస్



అమరావతి : ఇకపై విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి దేశ ఆర్థిక రాజ్దాని ముంబయికి డైరెక్ట్ విమాన సర్వీస్‌లు నడవనున్నాయి. గన్నవరం నుండి ముంబైకి విమాన సర్వీసును ఎంపీలు బాలశౌరి, ఎంపీలు కేశినేని చిన్ని ప్రారంభించారు. ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లు గన్నవరం నుంచి ప్రారంభం అయ్యాయని ఎంపీ బాలశౌరి వెల్లడించారు. కొత్త ప్రభుత్వంలో వేగంగా ఏపీ అభివృుద్ధి చెందుతుందన్నారు. రాజధానికి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావాలని.. ఇతర ప్రాంతాలకు కూడా ఎయిర్ లైన్ సర్వీసులు కావాలని ఆయన పేర్కొన్నారు. రాజధానికి కావాల్సిన అన్ని సర్వీసులు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు రావటానికి కృుషి చేస్తామన్నారు. ముంబై ఫ్లైట్ కనెక్టివిటీ ఫ్లైట్ ఇది ప్రయాణికులకు సులువుగా ఉంటుందన్నారు. గతంలో వీటిపై చాలా రిక్వెస్ట్‌లు పెట్టామని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియాకు ఎంపీ బాలశౌరి ప్రత్యేక కృుతజ్ఞతలు తెలిపారు. రాజధాని ప్రాంతం కావటంతో ఫ్లోటింగ్ కూడా ఉంటుందన్నారు. ఢిల్లీ ఫ్లైట్‌లు చాలా ఇబ్బందిగా ఉన్నాయి.. దీనిపై ఇండిగో వారితో మాట్లాడుతున్నామన్నారు. కొత్త టెర్మినల్ బిల్డింగ్ త్వరగా పూర్తి చేస్తామన్నారు. వ్యాపార వర్గాలకు ముంబై సర్వీస్ ఉపయోగపడుతుందని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. అద్భుతమైన ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అయ్యేలా కృుషి చేస్తామన్నారు. ఇంటర్నేషనల్ కనెక్టివిటీ ఫ్లైట్స్ త్వరలో అందుబాటులో ఉంటాయన్నారు. మొదటి రోజే ముంబై బుకింగ్స్ ఫుల్ అయ్యాయని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. మ్చిలీప్టం ఎంపీ బాల్శౌరీ చొర్వ వల్లే ఎయిరిండియా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఆయ్న ఎయిర్‌పోర్టు అథారిటీ ఛైర్మన్‌గా ఉన్న స్మ్యంలో ముంబయి, విజ్యాడ మ్ధ్య విమాన స్ర్వీస్ ప్రారంభించాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రులు, అధికారుల్కు విజ్ఞప్తి చేశారు.

**ఇకపై సీఐఎస్ఎఫ్ భద్రత**

గన్నవరం ఎయిర్ పోర్టులో ఇకపై సీఐఎస్ఎఫ్ భద్రత అందుబాటులోకి రానుంది. జులై 2 నుంచి అమల్లోకి రానున్నట్టు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. ఇప్పటి వరకు ఎస్పీఎఫ్, స్పెషల్ పోలీస్ ద్వారా గన్నవరం ఎయిర్ పోర్ట్ లో భద్రత సేవలు అందనున్నాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ద్వారా భద్రత కల్పిస్తున్నట్లు డీజీపీకి లేఖ ద్వారా ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ తెలిపారు.

## 19 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వానికి సంబంధించిన పనులు శరవేగంగా జరిగిపోతున్నాయి. ఈ నెల12 వ తేదీన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. 13న సచివాలయంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. 14న మంత్రులకు శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కొత్రప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 18న కేబినెట్ తొలి సమావేశం జరపాలని నిర్ణయించింది. 19వ తేదీ నుంచే అసెంబ్లీ సమావేశాలు ఏపీ ప్రభుత్వం నిర్వహించనున్నది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజు ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు వస్తారా లేదా అనేది హాట్ టాపిక్‌గా మారింది. అయితే 19న అసెంబ్లీకి వస్తారా మరుసటి తర్వాత వస్తారా అనేది తెలియాల్సి ఉంది. అయితే అసెంబ్లీ సమావేశాల నాటికి ఏపీలో శాంతిభద్రతల పరిస్థితి, పోలీసు హింస, లాక్ అప్ డెత్, అధికార దుర్వినియోగం, పోలీసుల పక్షపాత వైఖరి తదితర అంశాలపై పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆయా ఎస్పీలు, సీపీలకు ప్రభుత్వం లేఖలు రాసింది.

### వైసీపీ హయాంలో

## మహిళలకు రక్షణ కరువు



అమలాపురం : ఏపీలో శాంతిభద్రతలు, మహిళల రక్షణ విషయంలో శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు కావాలని కోరుకున్నానని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నానని.. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచి హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్వామి వారిని దర్శించుకున్నానని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధైర్యాన్ని, మంచి పరిపాలన అందించే విధంగా స్వామి వారిని కోరుకున్నానని తెలిపారు. వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్స్ ,ఆడపిల్లల అదృుశ్యం కేసులు పెరిగిపోయాయని మండిపడ్డారు. పోలీస్ ఉన్నతాధికారులతో చర్చించి నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట వెళ్లారు. ఈ సందర్భంగా అనితకు ఘన స్వాగతం పలికేందుకు టీడీపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. హోంమంత్రి హోదాలో తొలిసారిగా పాయకరావుపేటలో అనిత అడుగుపెట్టారు. వుష్పగుచ్చాలు. గజమాలలతో అభిమానులు స్వాగతం పలికారు. పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయంలో పూర్ణ కుంభంతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలో హోం మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇకపై పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు



అమరావతి: ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఫేజ్-2, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీశారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్‌ను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకుగల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలన్నారు. ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలన్నారు. దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్‌ను సిద్ధం చేయాలని తెలిపారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్‌బీ వినియోగం మీద సమగ్ర నోట్ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు కిట్‌లు అందజేసే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వకపోవడం పట్ల లోకేశ్ అసంతృాప్తి వ్యక్తం చేశారు.

## ఏం ప్రభుత్వం రా బాబు ఇది, మళ్లీ దొరల పాలనే.. : రేవంత్ సర్కారుపై వీహెచ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి పాలనపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు న్యాయం జరగడం లేదంటూ సొంత పార్టీ నేతే వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మళ్లీ దొరల పాలనే వచ్చిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై అధికారులు పట్టించుకోవడం లేదని.. బడుగు బలహీనర్గాల పాలన రావాలి అంటూ వ్యాఖ్యానించారు. ఇందిర గాంధీ పాలనలో మాదిగలకు 94 ఎకరాల భూమిని ఇచ్చామని.. ఔటర్ రింగ్ రోడ్డు రావడంతో రాగి కృఎష్ణరెడ్డి దురుద్దేశంతో చనిపోయిన వారి సంతకాలు ఫోర్జరీ చేసి పట్టాలు చేయించుకున్నారంటూ వీహెచ్ ఆరోపించారు. ఈ భూమికి సంబంధించిన కేసు కోర్టులో ఉందని.. అయినా సరే హెచ్ఎండీఏ అధికారులు పర్మిషన్ ఇచ్చారంటూ మండిపడ్డారు.ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృఎష్టికి తీసుకెళ్లినా కూడా ఏం చర్యలు తీసుకోవడం లేదని హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల్లో జరుగుతున్న పనులను వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఏం ప్రభుత్వం రా బాబు ఇది.. పేదలు భూములు కోల్పోయి రోడ్ల మీద తిరుగుతున్నారు.. విల్లాలు కట్టి మూడు కోట్లకు ఒక్కో విల్లాను అమ్ముతున్నారు.. మా ప్రభుత్వం వస్తే ఎవరి భూమి వారికే అన్నారు.. మరి ఇప్పుడు ఏం జరుగుతుంది. అంటూ సొంత పార్టీ ప్రభుత్వాన్నే వీహెచ్ నిలదీశారు. వందల కోట్ల స్కాం జరుగుతుందని వీహెచ్ సంచలన ఆరోపణలు చేశారు. స్లోగన్ బాగుంది కానీ న్యాయం జరగడం లేదని ప్రజలు అంటున్నట్టు వీహెచ్ తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు తప్పులు చేస్తారు.. తాము కోర్టుల చుట్టూ తిరుగాలా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వీహెచ్ చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది నిజంగా ఇందిర గాంధీ ప్రభుత్వం అయితే పేదల భూములు పేదలకు ఇవ్వాలి.. పది రోజుల్లో దీనిని ప్రభుత్వం తేల్చాలని.. లేదంటే ఆ భూమిలోనే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా అని చెప్పుకొచ్చారు. పేదలకు న్యాయం జరగకపోతే నక్సలైట్లుగా మారుతారని హెచ్చరించారు. ఇది 5 వందల కోట్ల స్కాం అని.. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే రేవంత్ రెడ్డికి కూడా చెడ్డ పేరు వస్తుంది అని వీహెచ్ హెచ్చరించారు.



## అడవుల వినాశనానికి పాల్పడితే
# కటకటాల్లోకి వెళ్లాల్సిందే

● మంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరికలు ● రాష్ట్ర ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం కలిగింది
● ప్రజల సమస్యలు స్వయంగా చూశాను ● అడవులను కంటికి రెప్పలా కాపాడతా...

అమరావతి ... రాష్ట్ర ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం కలిగిందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజల సమస్యలు స్వయంగా చూశానని.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగు నీరు అందించడంపై ప్రత్యేక దృఎష్టి పెడతామన్నారు. తాను నిర్వర్తించబోయే శాఖలు తన మనసుకు, జనసేన మూల సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్నాయన్నారు. అడవులను కంటికి రెప్పలా కాపాడతామని.. ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. అడవుల వినాశనానికి పాల్పడినా, ప్రయత్నించినా ఎంతటి వారైనా సరే కటకటాల వెనక్కు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు. సామాజిక వనాలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల పరిరక్షణపై ప్రత్యేక దృఎష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శాఖలు ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు చేర్చేవని మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

విశాఖ మన్యంలో పర్యటిస్తున్నప్పుడు కురిడి అనే గిరిజన గ్రామానికి వెళ్ళానని.. ఆ గ్రామ ఆడపడుచులు గుక్కెడు నీళ్ళ కోసం తాము పడుతున్న అవస్థలను చెప్పారన్నారు. పర్యావరణం పార్టీ సిద్ధాంతాల్లో భాగమని.. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృఎద్ధి ప్రస్థానం అనేది జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటన్నారు. ఒక పక్క పారిశ్రామిక అభివృఎద్ధి వేగంగా జరగాలన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందాలన్నారు. అయితే ఆ అభివృఎద్ధి పర్యావరణానికి హితంగా జరగాలన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు.

శాస్త్ర, సాంకేతిక విభాగాలు మానవాళి శ్రేయస్సుకు, లోక కళ్యాణానికి అత్యంత ఆవశ్యకమన్నారు. రేషన్ కార్డుదార్లకు నిత్యావసరాలు పంపిణీపై ప్రత్యేక దృఎష్టిపెడతామని మంత్రి వెల్లడించారు.

రైతుల నుంచి పంటల కొనుగోలు విధానం, వారికి సొమ్ములు చెల్లించడంలో మెరుగైన విధానాలు అవలంబిస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృఎద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని.. పర్యాటక కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పిస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

రాష్ట్రానికి ఒక బ్రాండ్ కల్పించడంపై దృఎష్టి పెట్టాలన్నారు. అదే విధంగా సినిమా రంగానికి రాష్ట్రంలో ప్రోత్సాహకరం, స్నేహపూరిత వాతావరణం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

చిత్రీకరణ ప్రాంతాలలో సినీ పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## అమరావతి అభివృద్ధి బాధ్యతను
# చంద్రబాబు నాపై ఉంచారు

● బాబు నమ్మకాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తా
● అత్యుత్తమ రాజధానిగా అమరావతిని నిర్మిస్తాం
● రెండున్నరేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టీకరణ
● ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి... ఏపీ పురపాలక, పట్టణాభివృఎద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాజధాని అమరావతి అభివృఎద్ధి బాధ్యతను చంద్రబాబు తనపై ఉంచారని వెల్లడించారు. చంద్రబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. అత్యుత్తమ రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని అన్నారు.

అమరావతిలో అనేక భవనాల నిర్మాణం వివిధ దశల్లో నిలిచిపోయిందని నారాయ వెల్లడించారు. పక్కా ప్రణాళికతో రెండున్నర సంవత్సరాల్లోనే ఏపీ రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇక, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ అభివృఎద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ చెప్పారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంపై ప్రత్యేకంగా దృఎష్టి సారిస్తామని వెల్లడించారు.

## వైఎస్ జగన్ నివాసం ముందున్న
# సెక్యూరిటీ షెడ్ల తొలగింపు!

● ఆక్రమణ, అక్రమ నిర్మాణాలన్న జీ.హెచ్.ఎం.సీ అధికారులు ● రహదారిలో రాకపోకలకు ఇబ్బందులంటూ ఫిర్యాదులు
● అధికారం పోగానే రేవంత్ సర్కారు నిర్ణయంపై మండి పడుతున్న వైసిపి



హైదరాబాద్... హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లోని వైఎస్ జగన్ ఇంటి ముందు ఉన్న పోలీస్ సెక్యూరిటీ షెడ్లను అక్రమంగా నిర్మించారంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు. రహదారికి అడ్డంగా ఉన్నాయనే ఫిర్యాదుతోనే మూడు షెడ్లను కూల్చేసినట్లు జీ.హెచ్.ఎం.సీ. అధికారులు చెబుతున్నారని తెలుస్తుంది. అవును... ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నివాసం ముందున్న నిర్మాణాలను జీ.హెచ్.ఎం.సీ అధికారులు తొలగించారు. వాస్తవానికి ఇవి అప్పట్లో పోలీస్ సెక్యూరిటీ కోసం నిర్మించిన షెడ్లుగా చెబుతున్నారు. అయితే ఇవి అక్రమ నిర్మాణాలు అని.. వీటిని తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి.. జీ.హెచ్.ఎం.సీ, పోలీసులు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారని తెలుస్తుంది. ఈ క్రమంలోనే శనివారం నాడు చర్యలకు ఉపక్రమించారని అంటున్నారు. ప్రస్తుతం ఈ విషయం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ భద్రత కోసం ఈ ఏర్పాట్లు అవసరమని ఆయన మద్దతు దారులు వాదిస్తున్నారని తెలుస్తుంది. అయితే... ఇది ప్రజల ఆస్తి అని, ఈ రహదారిగుండా వెళ్లడానికి ప్రజలకు మెరుగైన ప్రవేశం కల్పించడం కోసమే ఈ చర్యలు చేపట్టారని స్థానికులు, అధికారులు చెబుతున్నారని అంటున్నారు. ఏది ఏమైనా... గతంలో జగన్ అధికారంలో ఉన్నా లేకున్నా ఈ లోటస్ పాండ్ ను ఎవరూ టచ్ చేయకపోయినా... తాజాగా ఏపీలో ఎన్నికల ఫలితాల అనంతరం రేవంత్ రెడ్డి సర్కార్ టచ్ చేయడం ఆసక్తిగా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి!

## బీదర్ ఎక్స్‌ప్రెస్, పద్మావతీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దోపిడీ..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఖమ్మం జిల్లా చింతకాని సమీపంలో రెండు ఎక్స్ప్రెస్ రైళ్లల్లో దొంగలు పడి బంగారం క్యాష్ దోచుకుపోయారు. మచిలీపట్నం నుంచి బీదర్ వెళ్తున్న బీదర్ ఎక్స్ప్రెస్ అలాగే తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న పద్మావతి ఎక్స్ప్రెస్ రైళ్లలో బుధవారం అర్ధరాత్రి సమయంలో దోపిడీలు జరిగాయి. దుండగులు నాగులవంచ-చింతకాని మధ్య ఉన్న సిగ్నలింగ్ వ్యవస్థను ట్యాంపరింగ్ చేసి రెండు రైళ్లను ఆపినట్లు రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు. మొదట బుధవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత వచ్చిన బీదర్ ఎక్స్ప్రెస్ రైలును ఆపి నాలుగు రిజర్వేషన్ బోగీల్లోకి చొరబడ్డారు. కొద్దిసేపటి తర్వాత గ్రీన్సిగ్నల్ పడటంతో ఆ రైలు యథావిధిగా ముందుకు వెళ్లింది.రాత్ర ఒంటిగంట సమీపంలో అదే మార్గంలో వచ్చిన పద్మావతీ ఎక్స్ప్రెస్ను సైతం దుండగులు అదే ప్రాంతంలో ఆపారు. అయిదారుగురు దొంగలు కలిసి గాఢనిద్రలో ఉన్న పద్మావతి, వర్ధనమ్మ, వి.కుమార్ ఇతర ప్రయాణికుల మెడల్లోని బంగారు గొలుసులు, మరికొందరి నుంచి క్యాష్ ఎత్తుకెళ్లిపోయారు. సుమారు 25 తులాల బంగారు ఆభరణాలు, 20 వేల రూపాయల నగదు అపహరించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. బాధిత ప్రయాణికుల ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేసుకుని ఆ కేసును ఖమ్మంకు బదిలీ చేసినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్పీ తెలిపారు. సంఘటనా స్థలాన్ని రైల్వే ఎస్పీ సందర్శించారు. వేలిముద్రల నిపుణుల సహాయంతో వేలిముద్రలు సేకరించారు.

## అంతా ఆయన చెప్పినట్టే చేశాం..
### మాకేం సంబంధం లేదు : రిటైర్డ్ ఇంజనీర్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నాటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కర్త, కర్మ, క్రియ అని రిటైర్డ్ ఇంజనీర్లు తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ను కేసీఆర్ సూచించారని.. తమ్మిడిహట్టి వద్ద ప్రపోజ్ చేసినా దాన్ని పక్కకు పడేశారని ఇంజనీర్లు వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 2015లో వేసిన అనంతరాములు కమిటీలోని రిటైర్డ్ ఇంజనీర్లతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఇంజనీర్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి కీలకమైన సమాచారాన్ని అందించారు. అనంతరాములు కమిటీ రిపోర్టును పట్టించుకోలేదని అన్నారు. రిపోర్టును అప్పటి ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావు కేసీఆర్కు అందించినా తాను సంతకం చేయకుండా ఓ మూలన పడేశారని వాపోయారు. అనంతరం జస్టిస్ ఘోష్ స్పందించారు. తాను పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని తేల్చిచెప్పారు. విచారణకు రాకపోతే తనకు ఏం చేయాలో తెలుసన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లతో సమావేశమైన ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టులోని సబ్ క్రాంటాక్ట్ వ్యవస్థపై ఆరా తీశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీల అకౌంట్స్, బ్యాంక్ స్టేట్మెంట్స్ పరిశీలించే యోచనలో ఉన్నారు. వీటితో పాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి డేటా తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఆ అకౌంట్ల లెక్కలు చూస్తే అసలు విషయం బయట పడుతుందని.. ఎంత మొత్తం చేతులు మారాయనేదానిపై స్పష్టత వస్తుందన్నారు. ఇప్పటివరకు 10 నుంచి 15 సబ్ కాంట్రాక్టు ఇచ్చారని ఘోష్ నేతృఎత్వంలోని కమిషన్ వాటి వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటికే అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించిన కమిషన్.. అవి పరిశీలించాక అవసరమైతే సీడబ్ల్యూసీ వారిని పిలుస్తామన్నారు ఘోష్. ఇక ఏఈఈ, డీఈఈలను విచారించాలా లేదా అనేదానిపై తర్వాత తెలువుతామన్నారు. ప్రస్తుతానికి ఇంజనీర్లతో సమావేశం ముగిసిందని అఫిడవిట్లు వచ్చాకే తదుపరి విచారణ అంటూ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ స్పష్టం చేశారు.

# జగన్ నివాసంలో ప్రభుత్వ ఫర్నిచర్...

● కోడెల శివరామ్ స్పందన ● నాడు కోడెల శివప్రసాద్‌పై ఇలాగే కేసు పెట్టారన్న శివరామ్ ● నాడు కోడెల చెప్పేవరకు ఫర్నిచర్ ఉందన్న సంగతి ఎవరికీ తెలియదని వెల్లడి ● సీఎంవో ఖాతాలో తెచ్చిన ఫర్నిచర్‌ను జగన్ తన నివాసంలో ఉంచారని ఆరోపణ



అమరావతి....తాడేపల్లిలో జగన్ నివాసం వద్ద డబుల్ లేన్ రహదారి, ప్రభుత్వ ఫర్నిచర్ వినియోగం తదితర అంశాలు తాజాగా వివాదాస్పదమయ్యాయి. ప్రజాధనంతో నిర్మించిన డబుల్ లేన్ రోడ్డును ప్రైవేటు రోడ్డుగా మార్చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, అప్పటి సీఎం క్యాంపు ఆఫీసు నుంచే జగన్ ఇంకా రాజకీయ భేటీలు కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ ఫర్నిచర్ నే ఉపయోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దీనిపై దివంగత టీడీపీ నేత కోడెల శివప్రసాద్ తనయుడు కోడెల శివరామ్ స్పందించారు. ఆనాడు కోడెలపై అన్యాయంగా కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజు ప్రభుత్వ ఫర్నిచర్ తన వద్ద ఉందని కోడెల చెప్పకపోతే ఎవరికీ తెలిసేది కాదని, ఫర్నిచర్ తీసుకెళ్లాలని స్పీకర్ కు లేఖ రాశాక కోడెలపై కేసు పెట్టారని శివరామ్ వెల్లడించారు. అప్పటి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారని తెలిపారు.

జగన్ కూడా తాడేపల్లి, లోటస్ పాండ్ ఇళ్లకు రూ.18 కోట్లు ఖర్చు చేశారని, సీఎంవో ఖాతాలో తీసుకువచ్చిన ఫర్నిచర్ ను తన నివాసంలో అమర్చుకున్న జగన్.. ఆ ఫర్నిచర్ ను తిరిగి అప్పగిస్తానని లేఖ రాయలేదని కోడెల శివరామ్ పేర్కొన్నారు. ఫర్నిచర్ ఇవ్వనందుకు కోడెలపై కేసు పెట్టినట్టే, జగన్ మీద కూడా కేసు పెట్టొచ్చు కదా అని అన్నారు.

జగన్ పై వినిపిస్తున్న ఇతర ఆరోపణలు ఇవే...

క్యాంప్ ఆఫీసు పరిధిలోని 1.5 కిలోమీటర్ల రోడ్డుకు రూ.5 కోట్ల వ్యయం

ప్రకాశం బ్యారేజ్ నుంచి రేవేంద్రపాడు రహదారికి మంజూరైన నిధులతో క్యాంపు ఆఫీసు రోడ్డు నిర్మాణం

సీఎంగా ఉన్నప్పుడు క్యాంపు ఆఫీసు కోసం కోట్ల రూపాయల ఖర్చుతో పునరుద్ధరణ పనులు

ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన ఫర్నిచర్ నే ఇంకా వినియోగిస్తున్న జగన్

ఇంటి చుట్టూ ప్రహరీ గోడపై ఇనుప కంచె కోసమే కోట్లాది రూపాయల ఖర్చు

సోలార్ ఫెన్సింగ్, ట్రాన్స్ ఫార్మర్లు, యూపీఎస్ వ్యవస్థల ఏర్పాటు కోసం రూ.3.63 కోట్ల ఖర్చు!

# 17 నుంచి శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

● 5 రోజులపాటు ఆర్జిత సేవలు రద్దు
● ఆగమపూజలు అందుకుని భక్తులకు అనుగ్రహం

తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి. జూన్ 17 నుండి 21వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి రాత్ర 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ఈ ఉత్సవాల్లో శ్రీ అలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తిప్పలు, సంసార దుఃఖాలు తొలగి, మోక్షం సిద్ధిస్తుంది. పద్మసరస్సులో బంగారు పద్మం నుండి ఆవిర్భవించిన అలమేలు మంగ జీవకోటికి మాతృఎమూర్తిగా మారి భవజలధిలో మునిగిపోకుండా రక్షించి, సర్వసౌఖ్యాలు ప్రసాదిస్తారని తెప్పోత్సవాల మనకు సూచిస్తున్నాయి.



**ఐదు రోజుల షెడ్యూల్ ఇదే**

జూన్ 17వ తేదీ మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృఎష్ణస్వామి తెప్పలపై విహరిస్తారు. ఇక రెండో రోజు జూన్ 18న శ్రీ సుందరరాజస్వామి తెప్పలపై భక్తులకు దర్శనమిస్తారు. చివరి మూడు రోజులు జూన్ 19 నుంచి 21వ తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారు. చివరి 3 రోజుల పాటు పద్మసరోవరంలోని నీరాడ మండపంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అమ్మవారికి స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. అమ్మవారికి జూన్ 20వ తేదీ రాత్ర 8.30 గంటలకు గజవాహనం, జూన్ 21వ తేదీ రాత్ర 8.30 గంటలకు గరుడ వాహనసేవ నిర్వహిస్తారు. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజు ఆలయ మాడ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు :** తెప్పోత్సవాల కారణంగా అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు చేశారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృఎతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

## స్పందన పేరు తొలగింపు..
# ప్రక్షాళనకు సర్కార్ నిర్ణయం

● ఇకపై పబ్లిక్ గ్రీవెన్స్ రెడస్సల్ సిస్టమ్ పేరుతో ఫిర్యాదుల స్వీకరణ
● కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి : ప్రజల నుంచి సమస్యల పరిష్కారానికి స్పందనపేరుతో వినతులు స్వీకరిస్తూ వచ్చింది గత ప్రభుత్వం.. ప్రతీ సోమవారం కలెక్టరేట్లలో ఈ కార్యక్రమం నిర్వహించేవారు.. అయితే, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థ స్పందనను ప్రక్షాళన చేపట్టనుంది చంద్రబాబు సర్కార్.. స్పందన పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై పబ్లిక్ గ్రీవెన్స్ రెడస్సల్ సిస్టమ్ పేరుతో ఫిర్యాదులు స్వీకరించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం.. జిల్లాల కలెక్టరేట్లల్లో ప్రతి సోమవారం ఫిర్యాదులను స్వీకరిస్తోన్న కలెక్టర్లు, అధికారులు.. ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థకు పూర్తి ప్రక్షాళన అవసరమని భావిస్తోంది టీడీపీ ప్రభుత్వం. ఈ మేరకు సీఎస్ నీరభ్ పేరుతో మెమో జారీ చేశారు.. ఇకపై ప్రజా సమస్యల ఫిర్యాదులు-పరిష్కారాలు పేరుతో వినతుల స్వీకరించనున్నారు.. ప్రతి సోమవారం కలెక్టరేట్లలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు.





తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం,
ట్రైబల్ వెల్ఫేర్ సర్కిల్, వరంగల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం. DB2/56/56/EP-NIT/88/2024-25, తేది: 14-06-2024
ములుగు జిల్లాలోని ఏటూరునాగారం (మం)లోని దొడ్ల గ్రామంలో ప్రస్తుతం కూలిపోయిన వంతెనపై MS తాత్కాలిక ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మొత్తం వ్యయం రూ: 35.00 లక్షలు. బిడ్ సమర్పించుటకు ప్రారంభ తేది:18.06.2024 ముగింపు తేది: 27.06.2024 మ॥ 3.00 గంటలకు,. మరిన్ని వివరాలు https://tender telangana.gov.in 0870-2957645, (7893235624 TA to SE) వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ట్రైబల్ వెల్ఫేర్, వరంగల్
DIPR.RO.No.104-DP/CL/Advt/1/2024-25, Dt : 15-06-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
పటాన్‌చెరు & చామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్
టెండరు నోటీసు నిట్ నెం.Engg-03/GHMC/PTC-C-22/2024-25, తేది: 14-06-2024
**పని పేరు:** 3 నెం.ల. 3 వార్డులలో ఆలయ ప్రాంగణాన్ని చదును చేయడం **అంచనా వ్యయం : 3.48 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం** : 15-06-2024 ఉ॥ 10.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 21-06-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్, పటాన్‌చెరు సర్కిల్ ఫోన్ నెం.7995007417. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in పటాన్‌చెరు సర్కిల్-22 వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-22,ఎస్ఎల్‌పి జోన్, GHMC
DIPR.RO.No.700-PP/CL/Advt/1/2024-25 , Dt : 15-06-2024

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం. DB/HD/EE/SBD/2024 -25/01/292, తేది: 13-06-2024
మొత్తం పనుల సంఖ్య (03). మొత్తం అంచనా వ్యయం వరుసగా: రూ. 8,58,280/-, రూ.8,64,905/-, రూ. 48,721/- బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 21-06-2024 మ॥ 2.00 గం॥లకు. బిడ్ తెరచు తేది మరియు సమయం: 21-06-2024 మ॥ 2.15 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం/- జిల్లా ఆర్&బి ఆఫీసర్, ఇ.ఇ ఆర్&బి స్పెషల్ డివిజన్, కొత్తగూడెం
DIPR.RO.No.113-DP/CL/Advt/1/2024-25 , Dt :15-06-2024

DBS
వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **24.06.2024**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **24.06.2024న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | కస్టమర్ పేరు | బ్రాంచ్ పేరు | స్థూల ఆదాయం | నికర ఆదాయం |
|---|---|---|---|---|
| 46630587 | హరి హర కుమార్ జన్ను | మాదాపూర్, హైదరాబాద్ | 269.60 | 255.30 |
| 61232967 | ముక్తి కంఠ గుడ | రామచంద్రాపురం, హైదరాబాద్ | 141.70 | 130.50 |
| 14931267 | ప్రవీణ్ కుమార్ బోయినపల్లి | బోడుప్పల్ | 90.00 | 76.40 |
| 46132622 | మన్నెబోయిన గోపాల్ యాదవ్ | మల్కాజిగిరి, హైదరాబాద్ | 129.20 | 125.50 |
| 97132325 | షైలేష్ నారాయణ పుస్తె | న్యూ గడ్డిఅన్నారం, హైదరాబాద్ | 41.70 | 31.00 |

తేదీ : 14.06.2024
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
• DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
ఆదివారం
16 జూన్ 2024

సంపాదకీయం
editpage@suryaa.com

## అటు పాలన.. ఇటు ప్రక్షాళన..

ఏపీలో పాలన మొదలైంది.. ప్రక్షాళన షురూ అయ్యింది. అది కూడా కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధానమైన తిరుమల నుంచి నాలుగోసారి సీఎంగా పదవీ బాధ్యతలు తీసుకోగానే ఆయన ఆ ఏడుకొండవాడిని దర్శించుకున్నారు. భక్తి భావం అలా ముగియగానే.. ఆయనలోని పాలకుడు నిద్రలేచాడు. ఐదేళ్లలో ఏదీ సరిగా జరగలేదు. అన్నింటిలో అరాచకం.. అవినీతి.. ఏదీ సక్రమంగా లేదు.. పాలకుడు తరహాలో అధికారులు కూడా తయారయ్యారు. ఇక మారాలి.. ప్రక్షాళన జరగాలి. ఇక ముందు కూడా ఇలానే ముందుకు సాగుతుందంటే ఇక నడవదు. ఏపీ నయా సీఎం చంద్రబాబు నాయుడు థాట్స్ ఇలా ఉన్నాయి. అందుకే ఆ తిరుమలేశుడి దర్శనం ముగియగానే ఫస్ట్ ఫోకస్ తిరుమల తిరుపతి దేవస్థానంపైనే పెట్టారు.

నిజానికి వైసీపీ పాలనలో తిరుమల కొండపై అనేక అంశాలు వివాదస్పదమయ్యాయి. అన్యమత ప్రచారం కావొచ్చు.. పాలనాపరమైన నిర్ణయాలు కావొచ్చు. పవిత్రమైన తిరుమల కొండను రాజకీయాలకు కేంద్రంగా మార్చడం ఆఖరికి టీటీడీ ఛైర్మన్ పదవిని ఎవరికి అప్పగించాలన్న విషయాలు కావొచ్చు. ఇలా చాలా అంశాలు వైసీపీ, టీడీపీ నేతల మధ్య డైలాగ్ వార్ కారణమయ్యాయి. అందుకే తన ప్రక్షాళనను తిరుమల కొండపై నుంచే మొదలు పెడుతానంటున్నారు చంద్రబాబు. సో.. త్వరలోనే టీటీడీలో చాలా మార్పులు జరగబోతున్నాయని తెలుస్తుంది. వైసీపీ హయాంలో పాతుకుపోయిన అధికారులకు స్థానచలనం తప్పదని క్లియర్ కట్గా అర్థమవుతోంది. అంతేకాదు ఆ స్థానాల్లో టీడీపీ నేతలు, చంద్రబాబు అనుకూలమైన అధికారులు కొలువు దీరబోతున్నారు.

ఇది తిరుమల అంశం.. ఇక సీఎంగా చార్జ్ తీసుకున్న సమయం నుంచి తనలోని రూలర్ని నిద్రలేపారు చంద్రబాబు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఐదు ఫైళ్లు సంతకం చేశారు చంద్రబాబు. తొలి సంతకం.. మెగా డీఎస్సీ.. తాను అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్పై తొలి సంతకం చేస్తానన్నారు చంద్రబాబు. ఇచ్చిన మాటకు అనుగుణంగా ఆయన తొలి సంతకం చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఇప్పటికే డీఎస్సీని ఇచ్చింది. ఇప్పుడు దీనిని సవరించి.. కొత్త ప్రకటన విడుదల చేయనుంది కూటమి ప్రభుత్వం..

రెండో సంతకం.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు. ఈ యాక్టు వ్యతిరేకంగా ఎన్నికల ప్రచారంలో జోరుగా ప్రచారం చేశారు చంద్రబాబు.. వైసీపీ పెద్దలు ఈ యాక్టు అడ్డం పెట్టుకొని భూములు దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తానన్నారు.. చెప్పినట్టుగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం చేశారు

మూడో సంతకం.. పెన్షన్ 4 వేలకు పెంపు.. వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న 3 వేల రూపాయల కంటే ఒక వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేశారు చంద్రబాబు. అది కూడా ఏప్రిల్ నుంచే అమలు చేస్తామన్నారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా ఏప్రిల్ నుంచే పెంచిన పెన్షన్ డబ్బును పంపిణీ చేయాలని నిర్ణయించారు చంద్రబాబు.. అదే ఫైల్పై సంతకం చేశారు.

నాలుగో సంతకం.. అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం. టీడీపీ హయాంలో ఐదు రూపాయలకే భోజనం అందించేలా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 183 క్యాంటీన్లు నడిచేవి.. కానీ వైసీపీ ప్రభుత్వం వీటిని తొలగించింది. ఇప్పుడు మళ్లీ వీటిని ప్రారంభిస్తూ నిర్ణయం తీసుకుంటూ ఆ ఫైల్పై సంతకం చేశారు చంద్రబాబు.

ఐదో సంతకం.. స్కిల్ సెన్సస్.. నిరుద్యోగం.. ప్రస్తుతం ఏపీలో అత్యంత కీలకమైన సమస్య..అసలు ఎంతమంది ఉన్నత విద్యను అభ్యసించారు. ఎంతమందికి ఉద్యోగాలు లేవు.. ఎవరి నైపుణ్యాలు ఏంటి? ఈ లెక్కలను తేల్చేందుకు స్కిల్ సెన్సస్ను చేపట్టనుంది ఏపీ ప్రభుత్వం. దీనికి సంబంధించిన ఫైల్పై ఐదో సంతకం చేయనున్నారు చంద్రబాబు. ఈ సెన్స్ ద్వారా వచ్చిన డేటా ఆధారంగా..ఎవరికి ఎలాంటి నైపుణ్యంలో శిక్షణ అవసరమో.. దానిని అందించి నిరుద్యోగాన్ని రూపుమాపాలని అనుకుంటోంది చంద్రబాబు సర్కార్.

ఇవీ పాలన పరమైన నిర్ణయాలు ఇక గత ప్రభుత్వంలోని అవకతవకలను తవ్వి తీయడం కూడా పక్కా అంటున్నారు చంద్రబాబు.. కక్ష సాధింపు చర్యలు ఉండవని చేప్తూనే.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలి పెట్టేది లేదని చెబుతున్నారు. అంటే వైసీపీ హయాంలో తప్పులు చేసిన అధికారులు కావొచ్చు.. నేతలు కావొచ్చు. వదిలి పెట్టేది లేదని మాస్ వార్నింగ్ ఇస్తున్నారు.

సో.. అటు పాలన.. ఇటు ప్రక్షాళన.. ఏ విషయంలో తగ్గేదేలే అంటున్నారు చంద్రబాబు.. అంటే ముందు ముందు మరిన్నీ బ్రేకింగ్ న్యూస్లు చూడబోతున్నాం మనం. అది పాలన పరమైన విషయాల్లో కావొచ్చు. కేసుల నమోదు విషయంలో కావొచ్చు.

## అవకతవకగా నీట్ బీదేశ భవితపై వేటు

దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష ,ఆశావహ విద్యార్థులకు వేటుగా మారడం కడు శోచనీయం.అవకతవకల విధానంగా మారి, లక్షలాది విద్యార్థుల భవిత ను డోలాయమానంలో పడవెయ్యడం ఖండనీయం.ఈ దుస్థితికి కేంద్రం బాధ్యత వహించాలి.ప్రతీ సంవత్సరం దేశ వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు వైద్య కళాశాలలో ప్రవేశానికై ఈ పరీక్ష వ్రాస్తుంటారు.ఒక సీటు పొందడానికి పాతిక మంది పోటీ పడుతుంటారు.వారి కుటుంబాలు ఈ పరీక్షకు సన్నద్ధం చెయ్యడం కోసం లక్షల రూపాయల్ని వెచ్చిస్తుంటారు.వైద్య విద్య అభ్యసించడం అన్నది మెజారిటీ విద్యార్థుల,వారి తల్లిదండ్రుల కల. పేద,మధ్య తరగతి కుటుంబాలు ఈ పరీక్ష స్థాయికి తమ పిల్లలు చేరడానికే అప్పులు పాలవుతుంటారు.ఇంకోవైపు కోచింగ్ సెంటర్లు లో విద్యార్థులపై విపరీతమైన వత్తిడి.ఆత్మహత్యల దాకా వెళ్ళే పరిస్థితి.ఇంతమంది ప్రతిష్టాత్మకంగా భావించే,ఇంత పోటీ ఉన్న ఈ ప్రవేశ పరీక్ష ను కేంద్రం ఎంత పకడ్బందీగా జరపాలి?అర్హులైన విద్యార్థులు నష్టపోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి? దురదృష్టం.ఆ రకమైన నిబద్ధత ప్రశ్నార్థకంగా మారుతోంది.ఇరవై నాలుగు లక్షల మంది విద్యార్థులు లక్ష పైబడి ఉన్న సీట్ల కోసం ఈ ఏడు నీట్ రాశారు.అందులో ఒకే సెంటర్ లో ఎనిమిది మందికి వంద శాతం మార్కులు వచ్చాయి.ఒకే సెంటర్ లో సీరియల్ గా నెంబర్లు ఉన్న ఆరుగురికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది.కొంతమందికి ఎలా చూసినా వీలుకాని మార్కులు- అంటే అయితే రెండు,లేదా నాలుగు రావాల్సిన చోట మూడు రావడం లాగా అన్నమాట - వచ్చాయి. వీటిపై కోర్టు కి వెళ్తే, ప్రభుత్వం సమాధానం ఏమిటంటే కొన్నిచోట్ల గ్రేస్ మార్కులు కలపాల్సి వచ్చింది.అలా కలిసిన వారు 1563 మంది.వారి గ్రేస్ మార్కులు తీసివేసి లెక్కిస్తాం,కావాలంటే మరలా వారికి వెంటనే పరీక్ష పెట్టి అవకాశం కల్పిస్తాం.ఎంత అన్యాయం! కోర్టు కి వెళ్ళలేక పోయిన విద్యార్థుల సంగతి ఏమిటి? న్యాయంగా రావాల్సిన ర్యాంక్ తారుమారై నష్టపోయిన వారు వేలల్లో ఉండే అవకాశం లేదా? ఇంత అవకతవకలుగా నిర్వహించే వారికి పడాల్సిన శిక్ష ఏమిటి?లక్షలాది విద్యార్థుల,వారి కుటుంబాల భవిష్యత్ తో అలసత్వం తోనో,అవినీతి వల్లనో ఆడుకొనే అవకాశం ఎవరికీ ఉండకూడదు.ఇది దేశ గౌరవాన్ని భంగపరిచే ఉదంతం.న్యాయస్థానం తీర్పు, జరిగిన తీవ్ర అన్యాయాన్ని సరిదిద్దుతుందని ఆశ.ప్రభుత్వం ఇలాంటి తప్పిదాలు జరగకుండా శ్రద్ధ చూపాలని, పటిష్ట విధానాన్ని పాటించాలని ఆకాంక్ష.

డా.డివి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

# ప్రజలు బండకేసి బాదినా బుద్ధి రాదా?

- కళ్లు మూసుకుంటే చాలు ఐదు పూర్తవుతాయా?
- సినిమాలో ఓన్లీ ఫస్ట్ హాఫ్ మాత్రమే అయిందంటా...
- పార్టీ నాయకులను మభ్యపెడుతున్న జగన్
- గత ఐదేళ్లుగా గుర్తుకు రాని ప్రత్యేక హెూదా గుర్తొచ్చింది
- మండలిలో ప్రభుత్వాన్ని నిలువరించాలంటూ పిలుపు దేనికి సంకేతం
- అటు రాజ్యసభలో మాకూ సభ్యులున్నారంటూ కేంద్రానికి బెదిరింపులు
- కేంద్రం తలచుకుంటే జగన్ జైలుకు - వైసిపి మూత ఖాయం

నీరుకొండ ప్రసాద్
9849625610



ప్రజల మన్ననలు పొందిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాం. ఎన్నికల్లో ఏమైందో తెలీదు. కళ్లు మూసుకుంటే చాలు ఐదు సంవత్సరాలు అయిపోతుంది,2029 సంవత్సరం వచ్చేస్తుంది , సినిమాలో ఓన్లీ ఫస్ట్ హాఫ్ మాత్రమే అయిందంటూ పార్టీ నాయకులను మభ్యపెడుతున్నారు జగన్ రెడ్డి.ఇంటింటికీ మనం చేసిన మంచి ప్రజల్లో ఇంకా బతికే ఉంది. కాబట్టి మనం మళ్లీ పైకి లేవడం తథ్యం.కాకపోతే కొంచెం సమయం పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. విలువలు, విశ్వసనీయత. ఈ పదాలకు అర్థం తెలిసి ఉండటం రాజకీయాల్లో చాలా అవసరం. విలువలు, విశ్వసనీయత లేని మనిషిగా రాజకీయాలు చేద్దామా? లేదా కష్టాలు వచ్చినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు హుందాగా నిలబడి ఐదేళ్లు కళ్ళు మూసుకుంటే మళ్లీ మన ప్రభుత్వం వస్తుందంటూ అడుగులు వేద్దామా అన్నది కూడా ఆలోచించాలంటూ సిగ్గు,ఎగ్గూ లేకుండా నాయకులకు సుద్దులు చెబుతున్నారు జగన్ రెడ్డి.అమాయకంగా పేస్ పెట్టి నేను మంచి చేసాను అని మీకు మీరు చెప్పుకొంటే సరిపోతుందా?మీరు చేశానంటున్న మంచి కంటే ఆయన చేసిన చెడే ఎక్కువని జనం ఎన్నికల్లో తేల్చి గద్దెదించి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా పాతాళంలో పాతరేసినా సరే,చేసిన మంచి బతికే ఉందని, మళ్లీ పైకి లేస్తాం అని జగన్ రెడ్డి పార్టీ నాయకులకు భ్రమలు కల్పిస్తున్నారు జగన్ రెడ్డి. అట్లాగే కేంద్రంలో ఇప్పుడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, కేంద్రంలో 240 సీట్లకు అధికారపార్టీ పరిమితం కావడం, మరోవైపు రాష్ట్రంలో టీడీపీకి మంచి సంఖ్యరావడం, ఎన్డీయేలో కీలకంగా ఉన్న పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రత్యేక హెూదాను అడగకపోవడం చంద్రబాబు చేసిన మరో పాపం అని, ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రత్యేక హెూదా అడక్కపోతే రాష్ట్రంలో ఏ ఒక్క యువకుడు కూడా క్షమించబోరని జగన్ రెడ్డి సూక్తులు చెప్పారు. గత ఐదేళ్లు 31 మంది ఎంపీలు ఉండి కూడా రాష్ట్ర, ప్రజా ప్రయోజనాలకు,రాష్ట్ర హక్కులు హరిస్తున్నా,తన కేసుల మాఫీ కోసం కేంద్రానికి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలు బలిపీఠం ఎక్కించిన పెద్ద మనిషి ఇప్పుడు అప్పుడే ప్రత్యేక హెూదా పై మాట్లాడం హాస్యాస్పదం. గత ఐదేళ్లు 31 మంది ఎంపీలుండి ప్రత్యేక హెూదా పై చేసిందేమిటి? 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించి తీరుతామంటూ ప్రజలను దగా చేశారు. జగన్ కి ముఖ్యమంత్రి హెూదా దక్కింది కాబట్టి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అక్కరలేదని తేల్చారు.జగన్ కేంద్రం మెడలు వంచుతానని ప్రగల్భాలు పలికి చివరికి ప్రధాని కాళ్ళ పై పడిన విషయం గుర్తు తెచ్చుకోవాలి. పాలనలో విఫలమై ప్రజల తిరస్కారానికి గురియై ప్రతి పక్ష హెూదా దక్కని చరిత్ర హీనుడుగా మిగిలాడు జగన్.

తుచ్ఛ పాలకుడిగా వ్యవహరించి కూడా అందరి కన్నా ఉన్నతమైన వాడిననే భ్రమలో బతుకుతున్నారు జగన్ రెడ్డి.పాలనలో ఘోరంగా విఫలమై ఓడిపోయినా, ప్రజలు వైసిపిని పాతాళంలో పాతరేసినా జగన్ రెడ్డి విర్రవీగడం సిగ్గు చేటు.నీతి, నిజాయితీ,విశ్వసనీయత,విలువల విషయంలోఎంత అథమ స్థాయిలో ఉన్నారో ఇకనైనా ఆయన తెలుసుకొంటే మంచిది. జగన్ విలువలు,విశ్వసనీయతలు అంటూ సుద్దులు చెప్పడం చూసి జనం నవ్వుకొంటున్నారు. మహెూన్నతమైన ముఖ్యమంత్రి స్థానాన్ని,హుందాతనాన్ని జగన్ నవ్వులపాలు చేశారు.గొప్ప జనోద్ధారకుడిగా నటించడం. జనం పట్ల గొప్ప శ్రద్ధా,భక్తి ఉన్నట్లు మాట్లాడటం హాస్యాస్పదం. ఇంకా పవిత్రుడుగా,ప్రజల పట్ల బాధ్యత వున్నవాడిగా కనిపించాలని వేషాలేస్తూ రాష్ట్ర ప్రజలను ఇంకా మోసం చేస్తున్నారు. ఏ వ్యక్తికైనా నమ్మకం చాలా ముఖ్య మైనది. నమ్మకం లేని వ్యక్తులు ఎన్నినీతులు చెప్పినా నీటి మీద రాతలాంటివే.జగన్ అందరినీ కొంత కాలం, కొంత మందిని కొంత కాలం మోసం చేయవచ్చు. కాని అందరినీ ఎల్లకాలం మోసం చేయజాలరు.నమ్మకాన్ని కోల్పోయిన వారికి బుద్ధి చెప్పడానికి రేపనే రోజు ఒకటి వుంటుందని మర్చిపోకూడదు. ప్రజలు ఉత్త అమాయకులని పదే,పదే బురిడీ కొట్టించ వచ్చుఅనుకొంటున్నారు జగన్ రెడ్డి.మరోసారి ప్రజలను మభ్యపెట్టి గెలిచి జనాన్ని వెర్రి వాళ్ళను చేద్దామనుకొని జగన్ రెడ్డే వెర్రి వాడిగా మిగిలి పోయ్యారు. జగన్ రెడ్డి భరించలేమని ఎన్నికల్లో పీడ విరగడ చేసుకొన్నారు. జగన్ రెడ్డి తల్ల కిందులుగా గా తప్పస్సు చేసినా మరోసారి అవకాశం ఇవ్వరు. జగన్ రెడ్డి కి మరోసారి అధికారం ఇచ్చి వారి జీవితాలను నాశనం చేసుకోరు. అధికారంలో వున్న ఐదేళ్ల అక్రమాలకు,అవినీతికి,అరాచకాలకు తెగబడటమే తప్ప ప్రజాఅవసరాలను పట్టించుకొన్నది లేదు జగన్ రెడ్డి. ఇప్పటికైనా గాలి మాటలను కట్టి పెట్టండి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్ళు.ప్రజలంటే అంత లెక్కలేని తనమా? ప్రజల ఆలోచనలకు ఆగ్రహ మొస్తే,ప్యాలెస్ లు కూలి పోతాయి.మీరు సిద్ధం అనగానే ప్రజలు సిగ్గు వదులుకోనే సన్యాసులు కాదు. మీరు ఏమి చేసినా చూస్తూ ఉండటానికి,భరించడానికి నోట్లో వేలేసుకొనే పాపాయిలు కాదు.ఓటుతో వేటేసే నిర్ణయాధికారులు,ప్రజలంటే సంతలో కొనుక్కునే పశువులు కారు. తమను తాము కాపాడుకునేందుకు మీ లాగే బటన్ నొక్కి పీడకుల పీడ విరగడ చేసుకొన్నారు.,ప్రజలంటే మౌనంగా అన్నీ వింటూ,మనసుతో నడుచుకొనే,ఓటు విలువ తెలిసిన విలువైన వాళ్ళు.మూడో కన్ను తెరిచి నిరంకుశ రాజ్యాన్ని కుప్పకూల్చారు. రాష్ట్రాన్ని సొంత జాగీరు గా మార్చుకున్న పాపిష్టి పాలకుడుని ప్రజలు సాగనంపారు. రాష్ట్రాన్ని అవినీతి ఘనిగా మార్చి పంచభూతాలను దిగ మింగిన వైకాపాసురులు పై ప్రజానీకం కసితీరా వేటేసింది. రాకాసి రాబందులను,పిండారీలను మించిన దోపిడీ దారులను తరిమికొట్టారు.

ముఖ్యమైన హామీలను ,పనులను పక్కనబెట్టి వంద శాతం హామీలు అమలు చేశామని చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా?అడ్డంగా అబద్ధాలు చెప్పడానికి నోరెలా వస్తుంది. వైసిపి నాయకులు,కార్యకర్తలు ప్రతి పక్షం పై పగబట్టి. వెంటాడి,వేధించిన దమన కాండని,మారణ హెూమాన్నివెనకేసుకొచ్చిన జగన్మోహన్రెడ్డి నేడు ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ కార్యకర్తలపై బాధితులు ఎదురు తిరుగుతుంటే మాత్రం పచ్చమూకలు హింసాకాండకు పాల్పడుతున్నాయని వైసిపి నాయకులు గగ్గోలు పెట్టడం విడ్డూరంగా వుంది.ఎవరు నోరు మెదిపినా దాడులు చేస్తూ, తప్పుడు కేసులు పెట్టి నోటీసులతో పనిలేకుండా అర్ధరాత్రి గోడలు దూకి బెడ్రూంలలో ఉన్నా ప్రతిపక్ష నాయకులను,కార్య కర్తలను అరెస్టు చేసి వేధించారు. బాధితులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు కాలేదు. పైగా కేసులు పెట్టడానికి వెళ్లినవారిపై పోలీసుల సమక్షంలోనే దాడులకు దిగిన ఉదంతాలు కోకొల్లలు. ఇప్పుడు అధికారం కోల్పోయిన 10 రోజులకే వైసిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా వుంది. తన హయాంలో పటిష్టంగా ఉన్న శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి అంటూ కొత్త ప్రభుత్వం ఏర్పడకముందే నిందలు వెయ్యడం మొదలు పెట్టారు.ఎన్నికల్లో జగన్ రెడ్డిని బండ కేసి కొట్టినా బుద్ధిరాలేదు.నీవు నేర్పిన విద్యయే నెరజాక్ష అన్న చందంగా మీ పరిపాలనలో జరిగిన మారణ కాండ తెలుగుదేశం శ్రేణులు ఎలా మర్చిపోతారు.తానూ ఏదో పవిత్రంగా, పాలన చేసినట్లు,ఇప్పుడే శాంతి భద్రతలు అదుపు తప్పి నట్లు మాట్లాడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి ఇక నీవు ఏది చెప్పినా జనం నమ్మరు.నీ శకం ముగిసింది.కావునా చేసుకొన్న వారికి చేసుకున్నంత మహాదేవ అని పెద్దలు చెబుతారు.తప్పదు కర్మ ఫలం అనుభవించాల్సిందే పాలకుడు నిరంకుశుడు అయితే రాజ్యాంగానికి సమాధికట్టే అరాచకత్వం స్వైర విహారం చేస్తుంది. గత ఐదేళ్లుగా లెక్కలేని తనంతో తాను చెప్పిందే వేదంగా విశృంఖల అధికారాన్ని చెలాయించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కక్ష సాధింపులకు వాడుకున్న మదోన్మాది జగన్ రెడ్డి. జగన్ దురాగతాల నుంచి రాష్ట్ర భవిష్యత్ కాపాడుకోవడమే లక్ష్యంగా పరిపాలనలో కార్యదక్షుడుగా రుజువు చేసుకొన్నచంద్రబాబు కూటమిని జనావళి నిండు గుండెతో ఆశీర్వదించారు.అహంకారంతోవ్యవహరించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి ని భూస్థాపితం చేశారు ప్రజలు.

అట్లాగే ఆంధ్రప్రదేశ్ లోతాను చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే పాలనలో మార్పు చూపిస్తున్నారు సియం చంద్రబాబు. పాలనలో ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలు, పగ,ప్రతీకారం ఉండదని నిరూపించారు. రాష్ట్రంలో స్కూల్స్ పునఃప్రారంభమైన నేపథ్యంలో జగన్ ఫోటో ఉన్నా సరే విద్యార్థులకు ఆ కిట్ లనే పంపిణీ చేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దంటూ చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. కాగా గతంలో వైసిపి ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరించిన విషయం అందరికి తెలిసిందే. ప్రభుత్వ భవనాలకు వైసిపీ రంగులు మార్చింది జగన్ సర్కార్. చంద్రబాబు పేరుతో ఉన్న శిలాఫలకాలను,కట్టడాలను, నిర్మాణంలో వున్న భావనాలను కూడా ధ్వంసం చేయించింది.గతంలో చంద్రబాబుకు పేరొస్తుందన్న అక్కసుతో అమరావతికి మరణ శాసనం రాశారు. పేదలకు తక్కువ ఖర్చుతో అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేసి అన్నార్తుల పొట్టకొట్టారు. కానీ చంద్రబాబు మాత్రం ప్రజాధనం వృథా అవకూడదని భావించి జగన్ బొమ్మ ఉన్న స్కూల్ పిల్లల కిట్స్ ను విద్యార్థులకు అలాగే పంపిణీ చేయాలని ఆదేశించడం అంటే సియం చంద్రబాబుకి ప్రజాధనం పట్ల ఎంత బాధ్యత వున్నదో అర్థం అవుతుంది. విధ్వంసం నుంచి విముక్తి దిశగా,విద్వేషం నుంచి విప్లవాత్మక మార్పులు దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రయాణం ప్రారంభం అయింది.

# జాతీయ భద్రతా సలహాదారుగా మరోమారు అజిత్ దోవల్

- హర్షణీయమైన పనితీరుతో ఆకట్టుకున్న తీరు
- ప్రాణాలకు తెగించి గూఢచర్యం చేసిన వైనం
- కాందహార్ విమాన హైజాక్ లో ప్రయాణికుల విడుదలలో కీలక పాత్ర
- "కీర్తి చక్ర" అందుకున్న అత్యంత పిన్న వయస్కుడైన పోలీసు అధికారి
- మోడీ పదవీకాలం పూర్తయ్యే వరకు పదవిలోనే ఉంచే అవకాశం

యేచన్ చంద్ర శేఖర్
8885050822



జాతీయ భద్రత సలహాదారు (ఎన్ఎస్ఏ)గా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజీత్ దోవల్ను కేంద్ర ప్రభుత్వం మరోసారి నియమించింది. క్యాబినెట్ మంత్రి హెూదాతో సమానమైన ఈ పదవిలో ఆయన నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఈ నెల 13వ తేదీన ఆమోదించగా, ఈ నెల 10వ తేదీ నుంచి మొదలుకొని ప్రధాని నరేంద్ర మోడీ పదవీకాలం పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన ఎన్ఎస్ఏగా కొనసాగుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ పేర్కొంది. 2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మే 30వ తేదీన తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తిరిగి 2019లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 3 జూన్ 2019న రెండవ సారి నియమితులయ్యారు. విశ్రాంత ఐపిఎస్ అధికారి అయిన దోవల్ గతంలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్గా పనిచేశారు.

అజిత్ దోవల్ జనవరి 20, 1945న ఉత్తరాఖండ్లోని ఓ కుగ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి, మేజర్ జివన్ దోవల్, భారత సైన్యంలో అధికారి కావడంతో ఆయన రాజస్థాన్లోని అజ్మీర్ మిలిటరీ స్కూల్లో విద్యనభ్యసించారు. 1967లో ఆగ్రా యూనివర్సిటీ నుండి ఎకనామిక్స్లో మాస్టర్స్ పట్టా పొందారు. 1968లో ఐపిఎస్ అధికారిగా కేరళ కేడర్కు నియమితులైన ఆయన ఆ తరువాత 1972లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో చేరారు. 1989లో ఆయన భారత దేశంలోనే అశోక చక్ర తరువాత రెండవ అత్యున్నత శాంతి కాల శౌర్య పురస్కారమైన "కీర్తి చక్ర" అందుకున్న అత్యంత పిన్న వయస్కుడైన పోలీసు అధికారిగా చరిత్ర సృష్టించారు. వృత్తి నిర్వహణలో భాగంగా ఆయన మిజోరం మరియు పంజాబ్ రాష్ట్రాలలో తిరుగుబాటు వ్యతిరేక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన 1999 లో కాందహార్లో హైజాక్ కు గురైన ఎయిరిండియా విమానం నుండి ప్రయాణ ికులను విడుదల చేయించడానికి ఏర్పాటైన త్రిసభ్య సంధానకర్తల బృందంలో ఒకరిగా కీలక పాత్ర పోషించారు. 1971 మరియు 1999 మధ్యకాలంలో ఆయన కనీసం 15 ఇండియన్ ఎయిర్లైన్స్ విమానాల హైజాకింగ్ సంఘటనలను విజయవంతంగా పరిష్కరించారు. 1988లో ఆపరేషన్ బ్లాక్ థండర్ సమయం లో, దోవల్ ఐఎస్ఐ ఏజెంట్గా నటించి పంజాబ్ లోని స్వర్ణ దేవాలయం లోకి ప్రవేశించాడు. ఖలిస్తానీ వేర్పాటువాదుల రహస్య సమాచారాన్ని సేకరించాడు. వారి బృందంలో ఒక ముఖ్యమైన సభ్యుడిగా వ్యవహరిస్తూనే వారి ప్రణాళికలను భంగపరిచేందుకు తప్పుడు సలహాలు ఇచ్చాడు. స్వర్ణ దేవాలయం లోకి నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ ప్రవేశించి విజయవంతంగా అక్కడ దాగి ఉన్న ఖలిస్తానీ తీవ్రవాదులను మట్టుబెట్టి వారి ఆధీనం నుండి మందిరాన్ని తప్పించి సాధారణ పరిస్థితులు కల్పించడంలో ఆయన అందించిన సహాయం అత్యంత కీలకం. సిక్కిం భారత్లో విలీనం కావడానికి అవసరమైన నిఘా సమాచారం సేకరించడంలో ఆయన పాత్ర శ్లాఘనీయమైనది. దోవల్ భారతదేశం యొక్క మూడవ జాతీయ భద్రతా సలహాదారు ఎం కె నారాయణన్ వద్ద ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో శిక్షణ పొందారు. 2004లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆయనను ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ గా నియమించగా 2005లో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించి ఆయన పదవీ విరమణ పొందారు. అంతకు పూర్వం పదేళ్ళు ఆ సంస్థ ఆపరేషన్ విభాగం అధిపతిగా కొనసాగిన ఆయన ఐబి మరియు లా ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా అద్వితీయ ప్రతిభ కనబరిచారు. జూన్ 2014లో ఇరాక్, తిక్రిత్ లోని ఆసుపత్రిలో చిక్కుకున్న 46 మంది భారతీయ నర్సులను తిరిగి స్వదేశానికి తీసుకురావడంలో దోవల్ కృషి సఫలమయ్యింది. 18 సెప్టెంబర్ 2016న జమ్మూ కాశ్మీర్ లోని యూరి లోని సైనిక ప్రధాన కార్యాలంపై జైష్ ఏ మొహమ్మద్ తీవ్రవాదుల దాడిలో 19 మంది భారత సైనికుల దుర్మరణానికి ప్రతీకారంగా 29 సెప్టెంబర్ 2016న జరిపిన సర్జికల్ స్ట్రైక్ మరియు 14 ఫిబ్రవరి 2019న పుల్వామాలో మానవబాంబు దాడి ద్వారా 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లను పొట్టనబెట్టుకున్న ఘటనకు ప్రతిచర్యగా పాకిస్థాన్ సరిహద్దులోని బాలాకోట్ లో యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరిచేలా జరిపిన వైమానిక దాడులు దోవల్ పర్యవేక్షణలో జరిగాయి. ఈ దాడుల వ్యూహకర్తలలోని ఏడుగురు సభ్యుల బృందంలో ఒకరైన దోవల్ ఆ రోజు వార్ రూంలో నిద్రలేని రాత్రి గడిపారు. ఈ నేపథ్యంలో జరిగిన దాడుల సందర్భంగా పాక్ భూభాగంలో బందీగా చిక్కిన భారత వాయుసేన పైలట్ అభినందన్ వర్ధమాన్ ను విజయవంతంగా విడుదల చేయించడానికి అమెరికా విదేశాంగ కార్యదర్శి మరియు జాతీయ భద్రతా సలహాదారుతో ఆయన చర్చలు జరిపారు. దౌత్య మార్గాలు మరియు చర్చల ద్వారా డోక్లామ్ ప్రతిష్టంభనను తొలగించడంలో ఆయన చేసిన కృషిని విదేశాంగ మంత్రి జయశంకర్ మరియు చైనాలోని భారత రాయబారి విజయ్ కేశవ్ గోఖలేలు ప్రశంసించారు. నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడమే కాక వ్యూహాత్మక నాయకత్వానికి ఆయన పేరు గడించారు. దోవల్ నేతృత్వంలో జరిగిన చర్చల ద్వారా 15 మే 2020న, మయన్మార్ సైనిక దళాలు అస్సాం మరియు ఇతర ఈశాన్య రాష్ట్రాలలో చురుకుగా ఉన్న 22 మంది మిలిటెంట్ నాయకుల బృందాలను భారత ప్రభుత్వానికి అప్పగించాయి. విధి నిర్వహణలో అత్యధిక సమయాన్ని ఆయన యాక్టివ్ ఫీల్డ్ ఇంటెలిజెన్స్ అధికారిగా ఉన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 2018లో, అతను వ్యూహాత్మక పాలసీ గ్రూప్ ఛైర్మన్గా నియమితుడయ్యారు.పాకిస్తాన్ లోని భారత హై కమిషన్ కార్యాలయంలో 1981 నుండి 1987 వరకు ఇస్లామాబాద్ లోని భారత హైకమిషన్లో పని చేసిన ఆయన అంతకు ముందు ఒక సంవత్సరం పాటు ఐబి రహస్య గూఢచారిగా అత్యంత ప్రమాదకర పరిస్థితులలో వ్యక్తిగత ఉనికిని గోప్యంగా కాపాడుకుంటూ పాకిస్థాన్ కేంద్రంగా తీవ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న చురుకైన మిలిటెంట్ గ్రూపుల కదలికలపై కీలకమైన సమాచారాన్ని మాతృసంస్థకు చేరవేసే వారు. అప్పటి ఒక సంఘటన గురించి తెలిస్తే మన ఒళ్ళు జలదరిస్తుంది. పాకిస్థాన్ లో గూఢచర్యం నిర్వహిస్తున్న సమయంలో తన ఉనికి తెలియకుండా ఆయన సాధారణ స్థానిక పాకిస్థానీ పౌరుని వేషధారణతో సంచరిస్తుండగా ఒక మసీదు వద్ద కూర్చుని ఆయననే గమనిస్తున్న వృద్ధుడు తన వద్దకు రమ్మని సైగ చేయడంతో అతని వద్దకు వెళ్ళగా ఆయన దోవల్ ను నఖశిఖపర్యంతం చూసి నువ్వు 'హిందువు' కదా అనగా అందుకు ఆయన 'కాదు' అని సమాధానం చెప్పారు. దాంతో ఆ వృద్ధుడు దోవల్ ను తన వెంట రమ్మని మూడు నాలుగు సందుల గుండా నడిపించి ఒక పూరింట్లోకి తీసుకెళ్ళి తలుపు మూసి ఇప్పుడు చెప్పు నువ్వు 'హిందువు' కదా అని రెట్టించడంతో ఆయన మరోసారి కాదు అని చెప్పడంతో, ఆ వృద్ధుడు దోవల్ చెవికి ఉన్న చిన్న రంధ్రం చూపించి ఇది హిందువులకు మాత్రమే ఉంటుంది అన్నాడు. అందుకు దోవల్ "అవును నేను జన్మతః హిందువును అయినప్పటికీ తరువాత మతం మార్చుకున్నాను" అన్నాడు. అప్పుడు ఆ వృద్ధుడు నేను కూడా హిందువునే అని చెప్తూ ఒక అరలో భద్రపరచిన దేవతామూర్తులను చూపించి నా కుటుంబ సభ్యులందరినీ ఇక్కడి వారు చంపేయడంతో నేను ఇస్లాంలోకి మారినట్లు నటిస్తూ ఏదో రకంగా కాలం వెళ్ళబుచ్చుతున్నాను అన్నాడు. దోవల్ చెవిని చూపిస్తూ నువ్వు వెంటనే ఆ రంధ్రం కనబడకుండా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకో లేదంటే నువ్వు పట్టుబడే ప్రమాదం ఉంది అని సలహా ఇచ్చాడు.

1993 బొంబాయి పేలుళ్ళ కుట్రదారుడు, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం కుమార్తె మరియు పాకిస్తాన్ మాజీ క్రికెటర్ జావేద్ మియాందాద్ కుమారుని విందు జూలై 13, 2005న దుబాయ్లోని గ్రాండ్ హయత్ లో నిర్వహించబడుతున్నందున దావూద్ ను అంతమొందించడానికి అది అత్యంత అనువైన సమయమని భావించిన అజిత్ దోవల్ అందుకు పథకాన్ని రచించారు. విదేశీ గడ్డపై భారత కమాండోలకు బదులుగా దావూద్ తో శతృత్వం గల చోటా రాజన్ అనుచరులు విక్కీ మల్హోత్రా మరియు ఫరీద్ తనాషాలను అందుకు ఉపయోగించుకోవడం మంచిదని భావించి అన్ని ఏర్పాట్లు చేసింది ఇంటలిజెన్స్ బ్యూరో. కాగా ఇంటలిజెన్స్ బ్యూరో మరియు బొంబాయి పోలీసుల మధ్య సమన్వయలోపం కారణంగా ఢిల్లీలోని ఒక ఫైవ్ స్టార్ హెూటల్లో బస చేసిన విక్కీ మల్హోత్రా మరియు ఫరీద్ తనాషాలను అరెస్టు చేయడంతో దావూద్ ను మట్టుబెట్టడం సాధ్యపడలేదు.

దోవల్ డిసెంబర్ 2017లో డా బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి, మే 2018లో కుమావ్ విశ్వవిద్యాలయం నుండి మరియు నవంబర్ 2018లో అమిటీ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. సాధారణంగా 15 సంవత్సరాలకు తక్కువ కాకుండా వృత్తి నిబద్ధత మరియు విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఇచ్చే "ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టింగ్విష్డ్ సర్వీస్"ను ఆయన సర్వీస్ లో చేరిన ఆరు సంవత్సరాలకే అందుకోవడం మరియు అతి పిన్న వయస్సులో అందుకున్న పోలీసు అధికారి కావడం విశేషం. వార్తాపత్రికలు మరియు పత్రికలకు వ్యాసాలు రాయడమే కాకుండా, అతను భారతదేశం యొక్క భద్రతా సవాళ్ళు, విదేశాంగ విధాన లక్ష్యాల గురించి వివిధ ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలలో, దేశ విదేశాలలో భద్రతకు సంబంధించిన మేధోమధన సదస్సులలో ప్రసంగించారు. ఆయన భారత ఇంటెలిజెన్స్ బ్యూరో ఆధీనంలో ఉగ్రవాద సంబంధిత సమాచారాన్ని సేకరించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేయడానికి ఏర్పాటైన మల్టీ-ఏజెన్సీ సెంటర్ మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో సమాచారాన్ని పంచుకోవడానికి ఏర్పాటైన జాయింట్ టాస్క్ ఫోర్స్ ఆన్ ఇంటెలిజెన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు.

ఇప్పుడిప్పుడే లోక్ సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన వెనువెంటనే కాశ్మీర్ లో తీవ్రవాద దాడులు జరగడం ఒకింత ఆందోళన కలిగించే పరిణామాలు. ఈ నేపథ్యంలో మూడోసారి జాతీయ భద్రతా సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన ఇండియన్ జేమ్స్ బాండ్, అజిత్ దోవల్ తన సుదీర్ఘానుభవంతో దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భగవంతుడు ఆయనకు సర్వశక్తులు ప్రసాదించాలని దేశ హితాన్ని కాంక్షించే పౌరులుగా కోరుకుందాం.

# 75 సంవత్సరాలుగా ఉత్పత్తి కులాలను నీచంగా చూస్తారా.....?

- ప్రభుత్వ పెద్దలారా..! బీసీలు బిచ్చగాళ్ళనుకున్నారా?
- విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి ఇంకా బహుజన కులాలు ఉద్యమాలు
- నేటి సమాజంలో చోటుచేసుకుంటున్నఅస్తవ్యస్థతకు కారకులెవరు?
- కాలం చెల్లిన వాదాలను పట్టుకొని వేలాడుతున్న నేతలెవరు?
- అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా పేద దేశంగానే భారత్

మన్నారం నాగరాజు,
95508 44433

(నిన్నటి సంచిక తరువాయి)

భట్రాజ కార్పొరేషన్ పంపించిన సమాచారం ప్రకారం గత ఎనిమిదేండ్లలో భట్రాజ సామాజిక వర్గానికి కేటాయించిన బడ్జెట్ రూ.13.30కోట్లు కాగా, అందులో రూ.95 లక్షలు ఖర్చు చేయడం సిగ్గుచేటు.

10 సం//లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు:
(శాఖల వారీగా కేటాయింపులు, ఖర్చులు (రూ.కోట్లలో)
బీసీ సంక్షేమం.సంవత్సరం.కేటాయింపులు.ఖర్చు
2014-15.కేటాయింపులు. 2,020.ఖర్చు1,090
2015-16.కేటాయింపులు.2,172.ఖర్చు.1,074
2016-17.కేటాయింపులు.2,537.ఖర్చు.2,832
2017-18.కేటాయింపులు.5,070.ఖర్చు.2,856
2018-19.కేటాయింపులు.5,960.ఖర్చు.3,863
2019-20.కేటాయింపులు.4,528.ఖర్చు.3,221
2020-21.కేటాయింపులు.4,356.ఖర్చు 3,023.
2021-22.కేటాయింపులు.5,522.ఖర్చు 3,178
2022-23.కేటాయింపులు.5,697.ఖర్చు3,350
మొత్తం.కేటాయింపులు.37,862.ఖర్చు.24,487

బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో తన మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం 5000 కోట్ల రూపాయలు బీసీలలో కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో చెప్పింది. వాస్తవానికి పది సంవత్సరాల బడ్జెట్లో 50, 000 కోట్ల రూపాయలు బీసీ కు రావాల్సిన బడ్జెట్ కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్లో ఖర్చు చేసింది24,487 ఇంతే....! ఇది బీసీల సంక్షేమం ఎట్లా అయితది.....!

గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ పాలల్లో స్వీయ చరిత్ర. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీసీలను మేము అభివృద్ధి చేశాం అంటూ గొప్పలు చెప్పుకొచ్చారు ఇక కొంతమంది కుహనా మేధావులు రాస్తున్న రాతలు చూస్తుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. స్వామి భక్తి ఉండాలి గాని ఇంతగా ఉండకూడదు అందుకే తెలంగాణ సమాజం బీసీలంతా ఏకమై కర్రు కాల్చి వాత పెట్టినారు. బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న కేసీఆర్ కు స్థానిక సంస్థలలో ఎందుకు ఓట్లు వెయ్యాలి. ఒక పక్కన ఆగమేఘాలమీద అసెంబ్లీలో ఆర్డినెన్స్ బీసీ రిజర్వేషన్స్ ఉన్న 33 శాతాన్ని తీసివేసి 18 శాతాన్ని కుదించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో పదవి రాకుండా చేసిన ఘనత కేసీఆర్ కి దక్కింది. కుహనా ఆహా మేధావులకు ప్రజలు వేస్తున్న ఒక ప్రశ్న:

బీసీల పట్ల 75 సంవత్సరాలుగా ఇంకా మోసం చేస్తూ ఉన్న పాలకులను ఎండగట్టాల్సింది పోయి చెక్కభజన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నది పాలకులు కాదా....! ఇది నగ్న సత్యం కాదా! ఇక కొత్తగాప్రభుత్వం ఏర్పాటు చేసినకాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలు నెరవేరుస్తాదని ఆశిద్దాం. లేనియెడల గత పాలకులకు పట్టిన గతే ప్రస్తుత పాలకులకు కూడా పడుతుందని చెప్పకతప్పదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయం

● బీఆర్ఎస్ అధినేత 'లేఖ'పై కాంగ్రెస్ నేతలు
● నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లే
● కోమటిరెడ్డి వ్యాఖ్య ● విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదన్న అద్దంకి దయాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం నరసింహారెడ్డి కమిషన్కు లేఖ రాసిన అంశంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు జైలుకు వెళ్లడం ఖాయమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. నరసింహారెడ్డి నిజాయితీకి మారుపేరని తెలిపారు. విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి పవర్ ప్లాంటులో రూ.30 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదని అద్దంకి దయాకర్ అన్నారు.

ఆయనను బద్నాం చేయాలనే ఉద్దేశ్యం తమకు లేదన్నారు. కేసీఆర్ తన హయాంలో ప్రభుత్వ సంస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో అన్ని విభాగాల్లోనూ కేసీఆర్ ప్రమేయంతోనే కుంభకోణాలు జరిగాయన్నారు. తప్పులు బయటపడతాయనే భయం కేసీఆర్ను పట్టుకుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు నిరూపించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోలు పెద్ద స్కాం అన్నారు. నిజానిజాలు ప్రజలకు తెలియాలన్నారు.

# జీ7 సదస్సులో మోడీ బిజీ బిజీ

● సాంకేతికతలపై గుత్తాధిపత్యం వద్దు
● జీ7 అనుబంధ సదస్సులో ప్రధాని మోడీ
● మళ్లీ మెలోడీ మూమెంట్.. మోదీ, మెలోనీ మరో సెల్ఫీ వైరల్



ఇటలీ: ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సెల్ఫీ దిగారు. మెలోడీ పేరుతో ఆ ఫొటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి వీరిద్దరూ స్వీయ చిత్రం తీసుకున్నారు. దీంతో ఈ మెలోడీ మూమెంట్ మళ్లీ ట్రెండింగ్గా మారింది. ఇటలీ లోని అపులియా వేదికగా జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రధాని మోదీ కి ఇటలీ ప్రధాని మెలోనీ నమస్తే అంటూ సాదర స్వాగతం పలికారు. కొద్ది సేపు వీరిద్దరూ ముచ్చటించుకున్నారు. సమావేశాలు పూర్తయిన అనంతరం మోదీతో మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో పాటు ఈ సెల్ఫీ వీడియోను మెలోనీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. హాయ్ ఫ్రెండ్స్, ఫ్రమ్ మెలోడీ అని క్యాప్షన్ ఇచ్చారు.

గతేడాది డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లోని దుబాయ్ వేదికగా జరిగిన కాప్28 సదస్సు సందర్భంగా వీరిద్దరి సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోదీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్ట్యాగ్ను జతచేశారు. అప్పటి నుంచి ఈ మెలోడీ పదం ట్రెండ్ అయ్యింది. కాగా.. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ..



స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది అని బదులిచ్చారు. ఇక, జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు.

అమెరికా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జపాన్ సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. వరుసగా మూడో దఫా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు మోదీకి పలువురు నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేపర్ లీకేజీకి రూ.30 లక్షలు

● నీట్ యూజీ ప్రవేశ పరీక్ష 2024లో అవకతవకలు
● నీట్ దర్యాప్తులో సంచలన విషయాలు..
● ఎలాంటి అక్రమాలు జరగలేదంటున్న కేంద్రం , నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ




పాట్నా : దేశంలో ఉన్న వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన నీట్ యూజీ ప్రవేశ పరీక్ష 2024 లో అక్రమాలు జరిగాయంటూ వెల్లువెత్తుతున్న ఆరోపణలతో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెల్లడి అవుతున్నాయి. నీట్ పేపర్ను లీక్ చేసేందుకు.. అభ్యర్థుల నుంచి ఏకంగా రూ.30 లక్షల చొప్పున నిందితులు తీసుకున్నట్లు తాజాగా తెలిసింది. బీహార్లో చేపట్టిన దర్యాప్తులో ఈ సంచలన విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. అయితే బీహార్లో ఈ నీట్ ప్రశ్నా పత్రం లీక్ అయినట్లు వార్తలు రాగా.. నీట్ ఆశావహులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఈ క్రమంలోనే ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తుండగా.. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మాత్రం.. నీట్ పరీక్షలో ఎలాంటి అక్రమాలు జరగలేదంటూ పేర్కొంటున్నాయి. నీట్ యూజీ ప్రవేశ పరీక్ష 2024లో అక్రమాలు జరిగినట్లు తాజాగా బీహార్ ఆర్థిక నేరాల విభాగం చేపట్టిన దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. నీట్ పేపర్ను లీక్ చేసినందుకు కొందరు అభ్యర్థులు రూ.30 లక్షల చొప్పున చెల్లించినట్లు.. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారంతో పలు నేషనల్ మీడియాల్లో విస్తృతంగా వార్తలు వెలువడ్డాయి. ఇక నీట్ ప్రశ్నపత్రం లీక్ అయిందని వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఇప్పటికే బీహార్ ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్-సిట్ను ఏర్పాటు చేసింది. నీట్ ఆరోపణలపై దర్యాప్తు చేసిన సిట్ అధికారులు ఈ కేసులో ఇప్పటివరకు 14 మందిని అరెస్ట్ చేశారు.

వీరిలో బీహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్ కూడా ఉండటం గమనార్హం. ఇప్పుడు ఈ జూనియర్ ఇంజినీర్ను విచారణ జరపగా.. కేసు కూపీ మొత్తం బయటికి వచ్చినట్లు సమాచారం. పేపర్ లీక్ గ్యాంగ్తో కలిసి తాను అవకతవకలకు పాల్పడినట్లు సిట్ విచారణలో ఆ జూనియర్ ఇంజినీర్ అంగీకరించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. నీట్ రాసిన విద్యార్థుల తల్లిదండ్రులతో తాను టచ్లో ఉన్నట్లు ఆ జూనియర్ ఇంజినీర్ సిట్కు చెప్పినట్లు సమాచారం. మే 4 వ తేదీన ఆ పేపర్ లీకేజీ గ్యాంగ్లో ఉన్న తమకు నీట్ ప్రశ్నపత్రం లభించిందని.. ఆ నీట్ ప్రశ్నాపత్రం కోసం కొంతమంది అభ్యర్థులు ఒక్కొక్కరి నుంచి తమ గ్యాంగ్ రూ.30 లక్షల నుంచి రూ.32 లక్షలు వసూలు చేసినట్లు ఆ జూనియర్ ఇంజినీర్ చెప్పినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత డబ్బులు ఇచ్చినవారిని సేఫ్హౌస్కు తీసుకెళ్లి నీట్ ప్రశ్నపత్రాన్ని చూపించినట్లు.. అరెస్ట్ అయిన మరో ఇద్దరు నిందితులు విచారణలో అంగీకరించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సిట్ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. మొత్తం 13 మంది నీట్ అభ్యర్థులు ఈ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీలో ఉన్నట్లు ఇప్పటికే సిట్ అధికారులు గుర్తించారు. ఇందులో నలుగురు విద్యార్థులను ఇప్పటికే అరెస్ట్ చేయగా.. మరో 9 మందికి తాజాగా నోటీసులు కూడా జారీ చేశారు. సోమ, మంగళవారాల్లో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో సూచించారు. అయితే పేపర్ లీక్ కాలేదంటూ ఇప్పటివరకు వాదించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. పేపర్ లీకేజీకి రూ.30 లక్షలు ఇచ్చారని వస్తున్న తాజా ఆరోపణలపై ఇంకా స్పందించలేదు.

# 18న వారణాసికి ప్రధాని మోడీ

● ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి సొంత నియోజకవర్గానికి ● అక్కడే 17వ విడత పీఎం-కిసాన్ పథకం నిధులు విడుదల ● కృషి సఖి సభ్యులకు సర్టిఫికెట్లను ప్రదానం



వారణాశి.. ప్రధాని మోడీ జూన్ 18న వారణాసిని సందర్శించనున్నారు. వరుసగా మూడోసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆయన తన పార్లమెంటరీ నియోజకవర్గానికి వెళ్లనున్నారు. అక్కడ 17వ విడత పీఎం-కిసాన్ పథకం నిధులు విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.26 కోట్ల మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లు చేరనున్నాయి.

**సర్టిఫికెట్ల పంపిణీ:** వ్యవసాయంలో తోటి రైతులకు సాయంగా పనిచేయడానికి శిక్షణ పొందిన 'కృషి సఖి' సభ్యులకు మోదీ సర్టిఫికెట్లను ప్రదానం చేయనున్నారు.

**వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం :** మోదీ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. వ్యవసాయానికి మోదీ ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. రైతుల ప్రయోజనాల కోసం ఆయన అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోదీ 17వ విడత విడుదలకు సంబంధించిన కిసాన్ పథకం ఫైల్పై తొలి సంతకం చేశారు. అని చౌహాన్ తెలిపారు. 2019లో ప్రారంభించిన పీఎం కిసాన్ పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ. 6 వేలు జమ అవుతుందన్నారు. పథకం ప్రారంభించినప్పటి నుండి దేశవ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులకు కేంద్రం రూ.3.04 లక్షల కోట్లకు పైగా పంపిణీ చేసిందని గుర్తు చేశారు. వారణాసిలో జరిగే కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, వివిధ రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారు.

**కృషి సఖీ పథకం గురించి క్లుప్తంగా :** రైతులకు సాయ పడుతూ అదనపు ఆదాయం ఆర్జించడం కోసం మహిళలకు పారా-ఎక్స్టెన్షన్ అగ్రికల్చర్ వర్కర్లుగా శిక్షణ ఇచ్చారు. వారిని కృషి సఖీగా పిలుస్తారు. ఇప్పటివరకు గుజరాత్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మేఘాలయ - ఈ 12 రాష్ట్రాల్లోని మహిళలు ఈ శిక్షణ పొందారు. రైతుల సంక్షేమం వ్యవసాయ సమగ్రాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కేంద్రం 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేస్తోంది.

ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ వ్యవసాయంలో అధికంగా బాల కార్మికులు ఉన్నారన్నారు. బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. దీనిపై అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ఈసీహెచ్వో ఫండింగ్ సభ్యుడు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ దావులూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడుతూ కార్యాలయ ప్రమాణాలను అభివృద్ధి చేయడం మా లక్ష్యమన్నారు. రెండు దశాబ్దాలలో బాల కార్మికులను గణనీయంగా తగ్గించామన్నారు. అయినా, ఇంకా అక్కడక్కడా ఉందన్నారు. పిల్లల హక్కులు కాపాడేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. వాకథాన్ ప్రారంభానికి ముందు బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం మానుకోవాలని వెంకట రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ వాకథాన్ను ఈసీహెచ్వో సభ్య సంస్థలైన గ్లోకల్, బేయర్, సింజెంటా, ఈస్ట్-వెస్ట్ సీడ్ ఇండియా, బీఏఎస్ఎఫ్, అడ్వాంటా, హెచ్ఎం క్లాజ్, సీడ్వర్క్స్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో యునిసెఫ్, ఎంవీ ఫౌండేషన్ పాల్గొన్నాయి. వివిధ విత్తనాల కంపెనీలకు చెందిన 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీహెచ్వో వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ ఈస్ట్-వెస్ట్ సీడ్ ఇండియా యూవీఎల్ ఆనంద్, డాక్టర్ ఎం మురళీ కృష్ణ (యునిసెఫ్) మసీజ్ బిగ్గా, మేనేజింగ్ డైరెక్టర్, (హెచ్ఎం క్లాజ్), డాక్టర్ వెంకట్రామ్, మేనేజింగ్ డైరెక్టర్ (సీడ్ వర్క్స్) ఎస్ శ్రీకాంత్, హెచ్ఆర్ హెడ్, (టీసీఎస్), వెంకు రెడ్డి (పీఆర్ఐడీఎస్), హర్ష చెబ్రా, హెచ్ఎస్ఈ హెడ్ (బీఏఎస్ఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ బీసీలను మోసం చేస్తోంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమగ్ర కులగణన జరిపి, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బి.సి జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద బి.సి కుల, సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాహుల్ గాంధీ బి.సి లు ఎంతమందో వారికి అంత వాటా ఇస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఎత్తి వేస్తామని చెప్పి దేశ వ్యాప్తంగా బి.సి ల ఓట్లతో మెజార్టీ సీట్లను గెలుచుకోవడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. బి.సి ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి బి.సి కులగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కామారెడ్డిలో సమగ్ర కులగణన అంటూ, గవర్నర్ తో బి.సి కులగణన అని అసెంబ్లీలో మాట్లాడించడం ఎలా సరైందని అన్నారు. నొసలుతో ఒకటి, నోటితో మరొకటి మాటాడుతున్న రేవంత్ రాజకీయాలను బి.సి లు అర్థం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర అంతా కూడా బి.సి లకు వ్యతిరేకంగానే జరిగిందని, కాకా కలేల్కర్ కమీషన్ నుండి మండల్ కమీషన్ వరకు బి.సి లకు వ్యతిరేకంగా పని చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందని ఉన్నారు. రాజ్యసభ సభ్యులు, బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఈ దేశ పాలకులు బి.సి లను బిక్షగాళ్ళను చేసారని, బి.సి ఓట్లతో రాజ్యములోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి లకు నష్టం చేస్తే ఊరుకునేది లేదని, ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర, హక్కుల కోసం రక్తం చిమ్మిన తెలంగాణ నేలపై బి.సి లకు అన్యాయం చేస్తే పాలకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి స్వాగతోపన్యాసం మేకల కృష్ణ చేయగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణ కుమార్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం, బి.సి కమీషన్ మాజీ సభ్యులు గౌరీ శంకర్, ముత్తా జయసింహ, ఎంబిసి నాయకులు కొల్లూరు సత్యనారాయణ, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, వళ్ళాల జగన్ గౌడ్, పొన్నం మహేశ్ గౌడ్, న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్, వివిధ సంఘాల నాయకులు న్యాయవాది గుండ్రాతి శారద గౌడ్ ఏటిగడ్డ అరుణ, అచ్చ నాగమణి, శ్రీహరి యాదవ్, దేశం మహేష్ గౌడ్, దత్తాత్రేయ, వజ్జ ధనుంజయ, కరుణాకర్ ముదిరాజ్, జైహింద్ గౌడ్, అశోక్ పోచం, నాగేందర్ గౌడ్, నిమ్మల వీరన్న, అంబాల నారాయణ గౌడ్, అశోక్ యాదవ్, కిరణ్ కుమార్, గుండ్రాతి శారద గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, సంజీవ్ నాయక్, రాంచందర్ నాయక్, హరిప్రసాద్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, లింగం శాలివాహన, రత్నం చారి, ఐలేశ్ యాదవ్, గంటా రాములు యాదవ్, రాజు గౌడ్, మధు, నాగారవు సత్యం యాదవ్, గిరబోయిన శ్రీనివాస్ యాదవ్, పోతరబోయిన రాజయ్య, బద్దుల రాజ్ కుమార్, నానబోయిన రవి, దాసరి కోటి తదితరులు పాల్గొనగా పోచబోయిన శ్రీహరి యాదవ్ వందన సమర్పణ తెలిపారు.

# డిప్యూటీ సీఎం బట్టికి అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు జన్మదిన సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ మల్లు భట్టి విక్రమార్కకు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపద్యమని పేర్కొన్నారు. మంచికి మారుపేరు మంచిని ఆశీర్వదించే మంచితనం పరుల మేలు కోరే అజాత శత్రువు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసే నాయకుడని పేర్కొన్నారు. అందిస్తాయి నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ఎదిగి సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు.

## లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్సే కాదు
# ఏపీలో వైసీపీదీ అదే పరిస్థితి : బాల్క సుమన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రెండు కూటముల మధ్య పోటీగానే దేశ ప్రజలు చూశారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఏపీలో వైసీపీ, ఒడిశాలో బీజేడీ, యూపీలో బీఎస్పీ కూడా ఏ కూటమిలో లేవని వెల్లడించారు. పేరుకే ప్రజా పాలన... కానీ ప్రతికార పాలన సాగిస్తున్నారని ఆగ్రహం సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు రెండు కూటముల మధ్య పోటీగానే చూశారని... అందుకే బీఆర్ఎస్కు సీట్లు రాలేదని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అన్నారు. ఇటు ఎన్డీయే, అటు ఇండియా కూటములలో లేని పార్టీలను దేశవ్యాప్తంగా ప్రజలు ఆదరించలేదని పేర్కొన్నారు. ఏ కూటమిలో లేని మూడు నాలుగు పార్టీలు లోక్ సభ ఎన్నికల్లో వెనుకబడినట్లు చెప్పారు. ఏపీలో వైసీపీ, ఒడిశాలో బీజేడీ, ఉత్తర ప్రదేశ్లో బీఎస్పీ ఏ కూటములలో లేవని... ఆ పార్టీలకు కూడా నిరాశాజనక ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణలోనూ అదే ఫలితం వచ్చినట్లుగా భావిస్తున్నామన్నారు. అయినప్పటికీ ఉద్యమ పార్టీగా, తెలంగాణ తెచ్చిన పార్టీగా ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

**పగ, ప్రతీకార పాలన సాగిస్తున్నారు :** తెలంగాణలో పేరుకే ప్రజాపాలన అంటున్నారని కానీ పగలతో, ప్రతీకారంతో కూడిన పాలనను సాగిస్తున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంతసేపూ కేసీఆర్పై విషం, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విద్వేషాన్ని రగిల్చే కుట్ర తప్ప మరొకటి లేదన్నారు. ప్రజలు అవకాశమిచ్చినందుకు ఏం చేద్దామనే ఆలోచన వారికి ఏమాత్రం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఇందుకు పాఠ్యపుస్తకాలను వెనక్కి తెప్పించడమే నిదర్శనమన్నారు. పాఠ్యపుస్తకాలపై నాటి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిల పేర్లు ఉన్నందుకు వాటిని వెనక్కి తీసుకుంటున్నారని మండిపడ్డారు. తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం వచ్చాక స్కూల్ పుస్తకాలపై జయలలిత ఫొటో ఉంటే ఆ ప్రభుత్వం వెనక్కి తీసుకోలేదని గుర్తు చేశారు. ఒకవేళ కేసీఆర్ ఫొటో ఉండటం ఇబ్బందికరమైతే వేసవికాలంలోనే సమీక్ష నిర్వహించవలసి ఉండాల్సిందన్నారు. కానీ విద్యాసంవత్సరం ప్రారంభమయ్యాక విద్యార్థుల్ని, పిల్లల్ని ఆందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో పట్టపగలు హత్య జరిగిందని ఇక రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడ ఉన్నాయన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్లో పసిపాపను తీసుకెళ్లి అత్యాచారం చేశారని, హైదరాబాద్లో గంజాయి మూకలు స్వైరవిహారం చేస్తున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్లో పట్టపగలే దోపిడీ దొంగలు రెచ్చిపోతున్నారన్నారు. గంజాయి మూకల స్వైరవిహారం, హత్యలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో రేవంత్ రెడ్డి ఈ విశ్వనగరాన్ని కాస్త విషాదనగరంగా చేశారని విమర్శించారు.

## జేఎన్టీయూ రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డిపై
# సీఎంకు ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో రెక్టార్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి పరిపాలన విభాగంలో ఘోరంగా విఫలమయ్యాడు కాబట్టి తక్షణమే తనని రెక్టార్ పదవి నుండి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వినతి పత్రం జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అందజేశారు. గతంలో పరిక్ష అధికారిగా ఉన్నప్పుడు దొంగ సర్టిఫికెట్ అమ్ముకున్నారని ఆరోపణలు ఉన్నాయి దానిపై విచారణ కమిటీ ఆదేశించింది కమిటీ రిపోర్ట్ ఆరోపణలు నిర్ధారించి కమిటీ రిపోర్ట్ ఇచ్చెను. గతంలొ తెలంగాణ ప్రభుత్వం సింగరేణి ఉద్యోగ జేయన్టీయుహెచ్ యూనివర్సిటీ నిర్వహించిన నియామకాల్లో బారి అవకతవకలకు పాల్పడిన యెడల ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న ఆశావహులు కోర్టు వెళితే నిజనిర్ధారణ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ రద్దు చేసింది. యూనివర్సిటి పరీక్షల విభాగాధిపతిగా ఉన్నప్పుడు దొంగ సర్టిఫికెట్లు అమ్ముకొన్నాడని ఫిర్యాదులు అందితే డాటా దగ్దం చేసెను. అప్పుడు లక్షల్లో సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు వచ్చిన యెడల దానిపై విచారణ కమిటీ వేసి నిర్ధారించి కమిటీ రిపోర్ట్ ఇచ్చారు. యూనివర్సిటీ పరిశోధన విభాగాధిపతిగా ఉన్నప్పుడు విద్యార్థులకు అకాడమిక్ గైడ్ లైన్స్ అమలు పరచడంలో విఫలమయ్యారు. యూనివర్సిటీ రెక్టారుగా పదవి పొందిన నెల రోజులు గడవకముందే యూనివర్సిటీ పరిపాలన వ్యవస్థ కుంటుపడింది. విద్యార్థులు ధర్నాలతో, పలు సమస్యలతో దర్శనమిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన రెక్టార్ నియామకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి మరియు యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ శ్రీ బుర్ర వెంకటేశంకు జేయన్టీయుహెచ్ జేఏసీ తరవున వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జేయన్టీయుహెచ్ జేఏసీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్కు అందుకు నోటీసులు ఇస్తారా?

## దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మిగులు విద్యుత్ అందించిన కేసీఆర్కు సంజాయిషీ నోటీసులు ఇస్తారా? అని టిఆర్ఎస్ నాయకులు దాసో శ్రావణ్ ప్రశ్నించారు. పగ, ప్రతీకార రాజకీయ కుయుక్తులకు మీ పాలన పరాకాష్ఠగా మారిందని విమర్శించారు. ప్రతీకార రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని సూచన విద్యుత్ లోటుతో ఇబ్బందులుపడిన తెలంగాణకు మిగులు విద్యుత్ అందించిన మాజీ సీఎం కేసీఆర్కు సంజాయిషీ నోటీసులు ఇస్తారా? అని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ' అంటూ లేఖ రాశారు. పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్ఠగా మీ పరిపాలన చాలా అధ్వానంగా మారిందని విమర్శించారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్తు అందించి వెలుగులు విరజిమ్మే తెలంగాణగా తీర్చిదిద్దినందుకు కేసీఆర్ గారికి సంజాయిషీ నోటీసులా?? తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు కేసీఆర్ కి సంజాయిషీ నోటీసులా?? ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు కేసీఆర్ గారికి సంజాయిషీ నోటీసులా??' అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గారూ... మీ ప్రతీకార రాజకీయాలను పక్కన పెట్టి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయండని సూచించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అభివృద్ధిని అడ్డుకునే మీ దుష్ప్రయత్నాలను విరమించుకోండని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో వెలుగులు విరజిమ్మిన రాష్ట్రం, కరెంట్ లోటుతో సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితిని మీ ప్రతీకార రాజకీయాలతో మరింత కష్టతరం చేయడం సరికాదు. హామీల అమలు చేతకాని గుంపుమేస్త్రీగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ సంజాయిషీల ప్రతీకార రాజకీయాలకు మీరు తెరలేపారు. రుణమాఫీ, రైతు భరోసా, ఉద్యోగాలు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ఆరు స్కాంలు

### రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ఫైర్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఆరు నెలల్లో ఆరు స్కాంలకు పాల్పడిందని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. బియ్యం స్కాం, లిక్కర్ స్కాం, ఫ్లై యాష్ స్కాంలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని విమర్శించారు. జనవరి 11న ఆర్టీసీ డిజిటల్ టిక్కెట్ల కోసం ఇచ్చిన టెండర్ను రద్దు చేసి.. ఆఫ్లైన్ టెండర్ను తీసుకువచ్చారని మన్నె క్రిశాంక్ అన్నారు. ఎన్ని సంస్థలు వచ్చాయి, ఎంత అమౌంట్కు కోట్ చేశారో చెప్పలేదని తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా ఛలో మొబిలిటీ అనే సంస్థకు టెండర్ను కట్టబెట్టారని విమర్శించారు. ఆర్టీసీ టిక్కెట్ కమీషన్ నేరుగా ఆ కంపెనీ ఖాతాలోకి వెళ్తుందని అన్నారు. కాంట్రాక్టు గురించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు గోప్యత పాటించారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 13,200 మిషిన్స్ కొనుగోలు చేశారు.. ప్రతి టిక్కెట్ కమీషన్ కంపెనీకి వెళ్తుందని క్రిశాంక్ ఆరోపించారు. ఈ కమీషన్లో పొన్నం ప్రభాకర్ వాటా ఎంత అని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసుల ప్రభుత్వంగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో టెండర్ల ప్రక్రియ ఓపెన్గా జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం అంటూ డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. రవాణా శాఖలో అవినీతిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.

# అన్నీ నిబంధనల ప్రకారమే

**● బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద చల్లేందుకు కమిషన్ ఏర్పాటు ● ఈఆర్సీ తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం ● జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ విచారణ నిష్పక్షపాతంగా లేదు ● విద్యుత్ విచారణ కమిషన్‌కు 12పేజీల లేఖ రాసిన మాజీ సీఎం కేసీఆర్**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందం, విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ విచారణ నిష్పక్షపాతంగా లేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ మేరకు విద్యుత్ విచారణ కమిషన్కు 12పేజీల లేఖను కేసీఆర్ పంపించారు. చట్ట విరుద్ధంగా విచారణ ప్రారంభించారంటూ నరసింహారెడ్డిపై లేఖలో మండిపడ్డారు. కేసీఆర్ మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు 53.89శాతం ఏపీకి 46.11శాతం విద్యుత్ కేటాయించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏ మాత్రం సరిపోదు. తెలంగాణ వచ్చే నాటికి 5వేల మెగావాట్ల కొరతతో రాష్ట్ర విద్యుత్ రంగం సంక్షోభంలో ఉంది. పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి అనేక నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర విభజన నాటికి 7,778మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్ను బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో 20వేల మెగావాట్లకు పైగా తీసుకెళ్లాం. ఛత్తీస్గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్ సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి తెలంగాణ ఈఆర్సీకి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే తెలంగాణ విద్యుత్ సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఈఆర్సీ ఆమోద ముద్ర వేసింది.

ఈఆర్సీ నిర్ణయాలపై రేవంత్ రెడ్డికి అభ్యంతరాలు ఉంటే ఆనాడే ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టును ఆశ్రయించే వారు.. కానీ ఎలాంటి అప్పీల్కు వెళ్లలేదు అని అన్నారు. ఈఆర్సీ తీర్పులపై ఎంక్వైరీలు, కమిషన్లు వేయకూడదన్న కనీస జ్ఞానం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోల్పోయిందని కేసీఆర్ లేఖలో మండిపడ్డారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరూ(జస్టిస్ నరసింహారెడ్డి) ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని ప్రభుత్వానికి సూచించకపోవడం విచారకరమన్నారు. మీరు అన్ని అంశాలను పరిశీలించకుండా నాపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని తప్పుపడుతూ అభ్యంతరాలను తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. 2014నాటికి సబ్ క్రిటికల్పై ఎలాంటి నిషేధం లేదు. 12 వ పంచవర్ష ప్రణాళిక కూడా సబ్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మించుకోవచ్చని తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే సబ్ క్రిటికల్ ప్లాంట్ పెట్టి తప్పు చేసినట్లు మాట్లాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చట్టబద్ధంగా అనుమతులు తీసుకునే భద్రాద్రి సబ్ క్రిటికల్ థర్మల్ స్టేషన్ ప్రారంభించామని కేసీఆర్ లేఖలో వివరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద చల్లేందుకు కాళేశ్వరం, విద్యుత్ కమిషన్లు ఏర్పాటు చేశారని కేసీఆర్ లేఖలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పటి ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేశారని మండిపడ్డారు. జస్టిస్ నరసింహారెడ్డి విచారించే అర్హతను కోల్పోయారని, బాధ్యతల నుంచి విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ కక్షతో గత ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందని ధ్వజమెత్తారు. 24 గంటల కరెంటు సరఫరాను తక్కువ చేసి చూపించే ప్రయత్నం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ విచారణ కమిషన్ ఛైర్మన్గా నరసింహారెడ్డి మాటలు ఎంతో బాధ కలిగించాయని కేసీఆర్ అన్నారు. జూన్ 15లోగా నా అభిప్రాయాలను మీకు పంపుదామని అనుకున్నా. కానీ ఈలోపే మీరు ఎంక్వైరీ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా నా పేరు ప్రస్తావించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నేను వ్యవధి అడిగితే ఏదో దయతలచి ఇచ్చినట్లు మాట్లాడటం చాలా బాధ కలిగించింది. మీరు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలన్న అభిప్రాయంతో మాట్లాడుతున్నట్లు స్పష్టంగా అర్థ అవుతోంది. మీ తీరు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంది. విచారణ పూర్తికాకముందే తీర్పు ప్రకటించినట్లుగా మీ మాటలు ఉన్నాయి. విచారణ నిష్పక్షపాతంగా కనిపించడం లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టం అవుతోంది. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోవాలని నరసింహారెడ్డికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## కేసీఆర్ సూచన మేరకే

# కాళేశ్వరం నిర్మాణం

**విచారణలో వేగం పెంచిన కమిషన్ ఛైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ వేగాన్ని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ వేగం పెంచారు. కేసీఆర్ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులను విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. రిటైర్డ్ ఇంజనీర్ల బృందం శనివారం కాళేశ్వరం కమిషన్ను కలిసింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం అక్కడే ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ సూచనల మేరకే పనులు చేసినట్లు కమిషన్కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్ట్ సమర్పించింది. మూడు బ్యారేజీల సబ్ కాంట్రాక్టర్లను కాళేశ్వరం కమిషన్ గుర్తించే పనిలో పడింది. సబ్ కాంట్రాక్టర్ల వివరాలను సేకరించే పనిలో నిమగ్నమైంది. అఫిడవిట్ల పరిశీలన పూర్తయిన తర్వాత తదుపరి కార్యాచరణను కమిషన్ ప్రారంభించింది.

అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్లను విచారణకు పిలిచి వారి నుంచి మరింత సమాచారం సేకరించే పనిలో కాళేశ్వరం కమిషన్ దృష్టి సారించింది. అఫిడవిట్ పరిశీలన తర్వాత ఓపెన్ కోర్టులోనే మరోసారి అందరిని కాళేశ్వరం కమిషన్ క్రాస్ ఎగ్జామినింగ్ చేయనున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టో బ్యారేజీల నిర్మాణంపై విచారణను ముమ్మరం చేసింది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజాప్రతినిధులకు నోటీసులు ఇస్తామని తెలిపారు. మాజీ భారీ నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్రావు, ముఖ్యమంత్రి కేసీఆర్ని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని చంద్రఘోష్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్కు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# బీఆర్ఎస్‌ను వదలని కష్టాలు

**● గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి ● కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ వేగవంతం ● కేసీఆర్, హరీష్‌లకు కమిషన్ బిగ్ షాక్?**




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ప్రస్తుతం తెలంగాణలో బీఆరెస్స్ పెద్దలకు ఫుల్ బ్యాడ్ టైం నడుస్తున్నట్లుందని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, అనంతరం లోక్ సభ ఎన్నికల్లో ఘోర ఫలితాలు, మరోపక్క పలువురు బీఆరెస్స్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారనే కథనాలు, ఇంకోపక్క ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, ఈడీ చేతికి గొర్రెల పంపిణీ పథకం... ఇవి చాలవన్నట్లు తాజాగా కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ సిద్ధమవుతుండటం! అవును... సుమారు 10ఏళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆరెస్స్ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వరుస కష్టాలు పలకరిస్తున్నయనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే గొర్రెల పంపిణీ పథకంలో సుమారు రూ.700 కోట్ల మేర అవినీతి జరిగిందని.. ఈ విషయంపై కేసీఆర్ కు ఈడీ నోటీసులు సిద్ధం చేసిందని కథనాలొస్తున్న వేళ.. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ సిద్ధమవుతోందని.. ఈ క్రమంలో త్వరలో మరోసారి ఆకస్మిక పర్యటనలు ఉండోచ్చని అంటున్నారు.

ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లకు నోటీసులు ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే గుసగుసలు తెలంగాణ రాజకీయాల్లో మొదలయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్పై వచ్చిన ఆరోపణలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతంగా కొనసాగుతుందని తెలుస్తుంది. ఇందులో భాగంగా గురువారం నాడు హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లను విచారించిన కమిషన్... నేడు మరికొందరిని పిలిచి విచారిస్తుందని తెలుస్తుంది. ఈ క్రమంలో హైడ్రాలజీ నిపుణుల కమిటీ, ఇంజినీరింగ్ కమిటీలను... రెండు వారాల్లో మధ్యంతర నివేదిక, వీలైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని కోరినట్లు తెలుస్తుంది! ఈ క్రమంలో ముందుగా టెక్నికల్ అంశాలు, అనంతరం ఆర్థిక అంశాలపై కమిషన్ దృష్టి సారించనుందని తెలుస్తుంది. ఇందులో భాగంగానే ఆనకట్ట నిర్మాణ అంచనాలు, అప్పులు, వడ్డీ రేట్లు మొదలైన అంశాలపై విచారణ చేయనుందని అంటున్నారు.

విచారణలో భాగంగా ఇప్పటికే ఎల్ టీ, నవయుగ, ఆఫ్కాన్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక ఇచ్చేందుకు జూన్ 30 డెడ్ లైన్ కావడంతో నిర్మాణ కంపెనీలు, అధికారుల నుంచి అన్ని వివరాలను సేకరిస్తోందంట కమిషన్. ఈ క్రమంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ లకు నోటీసులు ఇచ్చేందుకు గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేస్తున్నట్లు తెలుస్తోంది!!

## డిప్యూటీ సీఎంకు

# రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు

**థ్యాంక్స్ చెప్పిన భట్టివిక్రమార్క**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భట్టివిక్రమార్కతో కలిసి తాను ఉన్న ఫొటోను ట్వీట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 'రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, ఆర్థిక, విద్యుత్ శాఖామాత్యులు భట్టివిక్రమార్క గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు ఆయురారోగ్యాలు, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానం'టూ ట్వీట్ చేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. 'హృదయపూర్వక ధన్యవాదాలు సీఎం గారు... సదా కృతజ్ఞుడను' అని సీఎం ట్వీట్కు స్పందించారు. మల్లు భట్టివిక్రమార్క పుట్టినరోజు సందర్భంగా మల్లు రవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## రిజర్వేషన్ల అమలులో

# అక్రమాలను అరికట్టాలి

**● ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సిలింగ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి ● జీవో. నెం.550 ని సక్రమంగా అమలు పరుచాలి ● అవకతవకలపై ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలి. ● వైద్య - ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహతో బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రతినిధి బృందం చర్చలు**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సిలింగ్లో అక్రమాలను అరికట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌన్సిలింగ్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల అమలులో అక్రమాలు అవకతవకలపై జీవో నెం. 550 ని సక్రమంగా అమలు చేయకపోవడం వలన 262 మంది పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు దక్కకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆర్. కృష్ణయ్యతో పాటు గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్కుమార్, రాజేందర్, తదితర బీసీ నేతలు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కౌన్సిలింగ్లో జరిగిన అక్రమాల పై ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు మెడిసన్/ ఎంసెట్ కౌన్సిలింగ్ లో అన్యాయం జరుగుతుందని బి.సి సంక్షేమ సంఘం చాలా సం. రాలుగా 2000-2001 మధ్య హైకోర్ట్-సుప్రీంకోర్టులలో చాల పోరాటం చేసింది. చివరకు సుప్రీంకోర్టు కోర్టులో కేసు గెలిచిన తర్వాతనే ఈ జీవో నెం.550 ప్రభుత్వం జారీ చేసింది. గత 19 సంవత్సరాలుగా ఈ జీవో ప్రకారమే మెడిసిన్, ఇంజినీరింగ్.. పి.జి, అడ్మిషన్లు జరిపారు. గత సంవత్సరం ప్రభుత్వం అమలు చేయకపోతే సుప్రీం కోర్టుకు వెళ్లగా జీ.వో నెంబర్ 550 ప్రకారం అడ్మిషన్లు జరపాలని తీర్పుచెప్పింది ప్రస్తుతం హెల్త్ యూనివర్సిటీ అధికారులు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 550 జీవోను అనులు చేస్తున్నట్లు నటిస్తూ తూట్లు పొడుస్తున్నారు.

ఎక్కువ మార్కులు ఉండి ఓపెన్ కాంపిటిషన్ లో వచ్చే అభ్యర్థులను రిజర్వేషన్ క్రింద లెక్కించరాదు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధం. అనేక పోరాటాలు చేసి ఈ జీవో నెం.550 ను 18 సంవత్సరాల క్రితం బి.సి సంక్షేమ సంఘం పోరాడా తీసుకురావడం జరిగింది. అలాగే ఓపెన్ కాంపిటీషన్ లో వచ్చిన అభ్యర్థి కాలేజి ఆప్షన్ మార్చుకొని ఇంకొక కాలేజికి వెళతా అట్టి సీటును అదే కేటగిరికి చెందిన అభ్యర్థికి ఇవ్వాలని జీవో లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కూడా చెప్పింది. యూనివర్సిటీ అధికారుల అవగాహన లోపం వల్లన లేదా ఉద్దేశ్యపూర్వకంగానో ఓపెన్ కేటగిరీలో వచ్చినా విద్యార్థులను రిజర్వేషన్లలో చూపించడం వల్ల 262 మంది ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు రాకుండా పోయింది. ఉదాహరణకు 2019 మెడికల్ కౌన్సెలింగ్ లో ఓపెన్ కాంపిటీషన్ లాస్ట్ కటాఫ్ మార్కులు 509. (చివరి ర్యాంకు 43868) అంటే ఎస్సీ/ ఎస్టీ/బిసి అభ్యర్థుల రిజర్వేషన్లను లాస్ట్ కటాప్ మార్కుల తర్వాతనే రిజర్వేషన్లు లెక్కించాలి. రిజర్వేషన్ కేటగిరీ కింద వచ్చే ప్రతి బీసీ/ఎస్సీ/ఎస్టీ అభ్యర్థి మార్కులు 509 మార్కుల క్రిందనే ఉండాలి. 509 మార్కు కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ/ ఎస్టీ/ బిసి లు ఓపెన్ కాంపిటిషన్ క్రింద లెక్కించాలి.

అంతే కాదు 509 మార్కుల కంటే తక్కువ మార్కులు వచ్చిన వారిలో బీసీల 25 శాతం, ఎస్సీల 15 శాతం, ఎస్టీల 6 శాతం, మైనారిటీల 4శాత రిజర్వేషన్లు లెక్కించాలి. మొత్తం మెడికల్ సీట్లు 2487 ఇందులో ఎస్సీ / ఎస్టీ/ బీసీ మైనార్టీలకు 1243 సీట్లు కేటాయించాలిచేయాలి. కానీ ఇక్కడ వెట్ సైట్ ద్వారా చూసినప్పుడు 981 సీట్లు మాత్రమే ఈ వర్గాలకు కేటాయించినట్లు తెలువుతున్నాయి. అంటే దాదావు 262 సీట్లు ఎస్సీ/ ఎస్టీ/ బీసీలకు దక్కవలసినవి దక్కకుండా పోయాయి.

డ హెల్త్ యూనివర్సిటీ వారు మెట్రిక్స్ అమర్చిన విధానం లోపభూయిష్టంగా ఉంది. కంప్యూటర్ లో ఆన్ లైన్ వాసంలోని స్లైడింగ్ పద్ధతిలో లోపాలు ఉన్నవి. తెలివిగా రిజర్వేషన్ల వర్గాలకు అన్యాయం చేసినట్లు స్పష్టం గా పిస్తున్నాయి. అందుకోసం తమరు జోక్యం చేసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది నష్ట పోయిన సీట్లు కేటాయించి న్యాయం చేయాలని కృష్ణయ్య మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు.

# టీఎస్పీఎస్సీ గ్రూప్1 పరీక్షలు

**● పారదర్శకంగా నిర్వహించాలి**

**● యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ గారి అధ్యక్షతన టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి కి గ్రూప్ 1 నోటిఫికేషన్ సంబంధించినటువంటి అవకతవకలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ 1 మెయిన్స్ అభ్యర్థులు ఎంపిక విషయంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీను ఏదైతే 1:100 ప్రకారం మెయిన్స్ కు అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా గ్రూప్ 2 మరియు గ్రూప్ 3 సంబంధించిన పోస్టులను పెంచాలని, నిరుద్యోగ యువతకు ప్రవేశ పరీక్షలకు ఎటువంటి రుసుము తీసుకోమని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని నిరుద్యోగులను మోసం చేశారు అని అన్నారు మరియు టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో వెంటనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి, కుండే గణేష్, డా. బొంగోని సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్ రెడ్డి, కుమార్ యాదవ్, చిత్తారంజన్ రెడ్డి, అశోక్ ప్యాట, అరవింద్, దయాకర్, శ్రీనాథ్, సుధీంద్ర శర్మ, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపీ కార్యాలయం వద్ద ఎన్ఎస్‌యుఐ ఆందోళన

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః హైదరాబాద్లోని తెలంగాణ బీజేపీ కార్యాలయం వద్ద శనివారం మధ్యాహ్నం ఉద్రిక్తత చోటు చేసుకుంది. నీట్ ఎగ్జాంలో భారీ కుంభకోణం జరిగిందంటూ ఎన్ఎస్యూఐ కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో బీజేపీ కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. ప్రతిగా రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాసేపు ఇరువర్గాల పోటాపోటీ నినాదాలతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు బీజేపీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన ఎన్ఎస్యూఐ కార్యకర్తలను అక్కడి నుంచి తీసుకువెళ్లారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది.

# కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయం

**బీఆర్ఎస్ అధినేత లేఖపై కాంగ్రెస్ నేతలు**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం నరసింహారెడ్డి కమిషన్కు లేఖ రాసిన అంశంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు జైలుకు వెళ్లడం ఖాయమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. నరసింహారెడ్డి నిజాయితీకి మారుపేరని తెలిపారు. విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి పవర్ ప్లాంటులో రూ.30 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదని అద్దంకి దయాకర్ అన్నారు. ఆయనను బద్నాం చేయాలనే ఉద్దేశ్యం తమకు లేదన్నారు. కేసీఆర్ తన హయాంలో ప్రభుత్వ సంస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని విభాగాల్లోనూ కేసీఆర్ ప్రమేయంతోనే కుంభకోణాలు జరిగాయన్నారు. తప్పులు బయటపడతాయనే భయం కేసీఆర్కు పట్టుకుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు నిరూపించుకోవాలని సూచించారు.

# త్వరలో మంత్రివర్గ విస్తరణ

**● మంత్రి పదవిపై ఆశావాహుల ప్రయత్నాలు**

**● ప్రస్తుతం మంత్రి వర్గంలో 12 మంది.. మరో ఆరుగురికి అవకాశం**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః లోక్సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్కు మెజారిటీ స్థానాలు అందించేందుకు తీవ్రంగా కష్టపడ్డ సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు మరో టాస్క్. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్కు 8 సీట్లు దక్కిన సంగతి తెలిసిందే. దీంతో డబుల్ డిజిట్ సీట్లను గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ రేవంత్పై కాస్త అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఎన్నికల హడావుడి నుంచి బయటపడ్డ రేవంత్ ఇక ప్రభుత్వంపై, రాష్ట్రంలో పార్టీపై ఫోకస్ పెట్టారు. త్వరలోనే ఆయన కేబినెట్ను విస్తరించే అవకాశం ఉంది. ఈ సమాచారం తెలుసుకున్న పార్టీ ఎమ్మెల్యేలు తమ ప్రయ్నతాలను మొదలెట్టినట్లు తెలంగాణ మంత్రివర్గంలో త్వరలోనే మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉంది. దీని కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తులు పూర్తి చేశారని తెలిసింది. మరోవైపు కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్తో సహా 12 మందితో మంత్రివర్గం ఏర్పడింది. ఇప్పుడు ఖాళీగా ఉన్న ఆరు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలిసింది. లోక్సభ ఎన్నికల్లో కష్టపడి పార్టీ కోసం పని చేసిన వాళ్లకు మంత్రివర్గ కూర్పులో ప్రాధాన్యం ఉంటుందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి కేబినెట్ను సిద్ధం చేసుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది. అయితే మంత్రి పదవిపై చాలా మంది నేతలే ఆశ పెట్టుకున్నారు. ఇప్పటికే పదవి కోసం ఆశావహులు తమ ప్రయత్నాలనూ మొదలెట్టారు. ఈ నేపథ్యంలో పదవి ఎవరికివ్వాలన్నది రేవంత్కు పెద్ద టాస్క్ మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గం నుంచి నలుగురు, ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఇద్దరు, ఎస్టీ, కమ్మ, వెలమ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున కేబినెట్లో ఉన్నారు. కొత్తగా మైనారిటీలకు అవకాశం కల్పించాలని రేవంత్ చూస్తున్నట్లు తెలిసింది. ఒకరిని ఎమ్మెల్సీగా చేసి మంత్రి పదవి ఇచ్చే ఆస్కారముంది. ఇక ముదిరాజ్ వర్గం నుంచి కూడా ఒకరికి కేబినెట్లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు కాకుండా కాంగ్రెస్లోనే కొనసాగుతున్న వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వాలన్నది హైకమాండ్ ఆలోచనగా తెలుస్తోంది.

# అమరావతి కళకళ

- మళ్లీ పుంజుకున్న రాజధాని పనులు
- మాస్టర్ ప్లాన్ యథాతథంగా అమలు
- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న రైతులు



**ఐదేళ్లుగా ముళ్ల తుప్పలతో నిండిన రాజధాని అమరావతికి మళ్లీ కళ వచ్చింది. ఈ ప్రాంతాన్ని గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. మూడు రాజధానుల పేరుతో అభివృద్ధిని పక్కనపెట్టింది. మాస్టర్ ప్లానులో మార్పులు చేర్పులు చేసింది. దీనిపై రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి అధికారంలోకి రావడంతో మరలా అమరావతి వ్యవహారాన్ని ముందుకు తీసుకురానున్నారు. 9న అమరావతిలోనే ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రచారంతో నడుస్తోంది. దీంతో తుళ్లూరు, మందడం, వెంకటపాలెం, వెలగపూడితోపాటు అన్ని శిబిరాల్లోనూ రైతులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇప్పటి వరకూ నిర్వహించిన శిబిరాల విరమణ చేయటం విశేషం. కొత్త ప్రభుత్వ రాకతో పనులు పునర్ ప్రారంభం అవుతుండటంతో సరికొత్త కళ అమరావతి సంతరించుకోనుందని హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.**



ఆంధ్రప్రదేశ్లో ఇటీవల రాజకీయాలు శరవేగంగా మారిపోయాయి. ప్రభుత్వం మారిపోయింది. గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం పడిపోయి.. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏపీ ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో ఇప్పుడు అక్కడ రియల్ ఎస్టేట్పైనే చర్చ నడుస్తోంది. అక్కడ కొత్తగా రూపుదిద్దుకుంటున్న రాజధాని నగరం అమరావతిపై చంద్రబాబు నాయుడు మళ్లీ దృష్టి సారించడంతో.. ఇక్కడ హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ మార్కెట్ తగ్గొచ్చని చెబుతున్నారు నిపుణులు. 2014లో తెలుగు రాష్ట్రాలు విడిపోయిన సమయంలోనే.. అమరావతి గురించి ఆలోచించారు చంద్రబాబు నాయుడు. తర్వాత 2014-19లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అమరావతిని రాజధాని నగరంగా చేయాలని సంకల్పించి అందుకు పునాది వేశారు. తర్వాత చంద్రబాబు అధికారం కోల్పోగా.. వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాజధానిగా అమరావతి అంశాన్ని విరమించుకుంది. నిలిచిన నిర్మాణాలపై పరిశీలనకు కమిటీతెదేపా ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణాలను వైకాపా ప్రభుత్వం అర్థంతరంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ నిర్మాణాల పటిష్టత ఏ స్థాయిలో ఉందో తేల్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులతో ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఆ నివేదిక వచ్చిన తర్వాత పనులు చేపడతారు.



### 19 ఎకరాల్లో గాంధీ స్మృతి

పార్కులో 19 ఎకరాల్లో గాంధీ స్మృతి వనం అభివృద్ధి చేస్తారు. దీని ప్రణాళిక, ఆకృతులను సిద్ధం చేస్తున్నారు. 20 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతి వనం నిర్మిస్తారు. ఇందులో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. స్మారక గ్యాలరీ, బౌద్ధ ధ్యానకేంద్రం, గ్రంథాలయం ఏర్పాటు చేస్తారు. అంబేద్కర్ పార్క్ పక్కన దాదాపు 8 ఎకరాల్లో క్రాఫ్ట్ బజార్, శిల్పారామం తరహాలో యాంఫీ థియేటర్ ఉంటాయి. అంబేద్కర్ పార్కుకు రెండోవైపు 20 ఎకారాల్లో పూల తోట నిర్మిస్తారు. శాఖమూరు రిజర్వాయర్లో బోటింగ్ ఉంటుంది. 10 ఎకరాల్లో అడ్వెంచర్ పార్కు, 20 ఎకరాల్లో వెల్డర్ పార్కును అభివృద్ధి చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పార్కును నిర్మిస్తారు. ఇప్పటికే పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ రెండేళ్లలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

### కరకట్ట, సీడ్ యాక్సెస్ రోడ్లపై విద్యుత్ కాంతులు

కరకట్టపై వెలగని విద్యుద్దీపాలను సీఆర్డీఏ సిబ్బంది మారుస్తున్నారు. కరకట్ట రోడ్డుపై వెలగని 32 దీపాలను, మిగిలిన రోడ్లపై మరో 55 లైట్లను మార్చారు. సీడ్ యాక్సెస్ రోడ్డుపై రెండు దశల్లో రూ.9.60 కోట్లతో ప్రారంభించిన సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టును కూడా తాజాగా పూర్తి చేశారు. వెంకటపాలెం నుంచి రాయపూడి వరకు మొత్తం 9 కి.మీ. మేర ఈ మార్గంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. కరకట్ట రోడ్డు, అసెంబ్లీ, హైకోర్టు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్ అధికారుల నివాస సముదాయాలకు వెళ్లేందుకు మార్గాలు లేవు. ఇవి ముళ్ల పొదలతో నిండిపోవటంతో వీటిని శుభ్రం చేసారు. నిర్మాణంలో ఉన్న న్యాయమూర్తుల బంగ్లాలు, న్యాయ సముదాయం, సచివాలయ టవర్లు, ఎన్జీఓ అపార్ట్మెంట్లు, విట్ నుంచి సచివాలయానికి వెళ్లే మార్గం, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం, అమృత విశ్వవిద్యాలయం, నవులూరులోని ఎంఐజీ లేఔట్, స్టేడియం, శాఖమూరు పార్కు, ఎన్ఐడీకి వెళ్లే మార్గాల్లో ముళ్లచెట్లను కూడా తొలగించడంతో అందంగా కనిపిస్తోంది

### గ్రీన్ అండ్ బ్లూ సిటీగా

ఏపి రాజధాని అమరావతిని గ్రీన్ అండ్ బ్లూ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఉద్యానవనాలు, జలాశయాలతో కళకళలాడే విధంగా అమరావతి నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున పార్కుల నిర్మాణం జరుగుతోంది. ఏపీ రాజధాని అమరావతిలో ఆక్సిజన్ శాతం పెంచేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. పెద్ద ఎత్తున ఉద్యానవనాలు నిర్మించేందుకు సన్నద్ధమైంది. పచ్చదనంతో కళకళలాడే విధంగా పార్కులను తీర్చిదిద్దుతోంది. కృష్ణానది నుంచి న్యాయనగరం వరకు 300 ఎకరాల్లో శాఖమూరి పార్కు నిర్మిస్తోంది. ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
అలరించేలా పార్కు పార్కు నాలుగు వైపులా ఇ8, ఇ9, ఎస్ 11, ఎస్ 12 రహదారులు ఉంటాయి. పార్కు చుట్టూ 4.4 కిలోమీటర్లు చెట్లు పెంచుతారు. పార్క్ మధ్యలో దాదాపు 50 ఎకరాల్లో భారీ జలాశయం ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో బోటింగ్, ఎత్తన ఫౌంటేన్, లేజర్ షో ఏర్పాటు చేస్తారు. ఇక స్టార్ హోటళ్లు, పట్టాలు లేకుండా అయిస్కాంతంతో నడిచే రైలు, వెల్ నెస్ సెంటర్, స్నోవరల్డ్, వాటర్ స్పోర్ట్స్ నిర్మిస్తారు. మొత్తంగా ఆబాలగోపాలాన్ని అలరించే విధంగా .. ఈ పార్క్ ఉండనుంది.



### అమరావతికి పెట్టుబడులు

అమరావతి రాజధానిగా రూపుదిద్దుకుంటే అప్పుడు హైదరాబాద్ నుంచి కొంతమేర పెట్టుబడుల్ని ఆకర్షించగలదని.. ఇది హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ధరల్లో 10 నుంచి 15 శాతం వరకు దిద్దుబాటుకు గురిచేసే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది తాత్కాలికమే అవ్వొచ్చని చెప్పడం గమనార్హం.

### హైదరాబాద్ రియల్ ఎస్టేట్కు సవాలు

ఆంధ్రప్రదేశ్ అమరావతిలో అభివృద్ధి జరిగి మహానగరంగా రూపుదిద్దుకుంటే.. అప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్కు సవాలు విసురుతుందని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ రీసెర్చ్ తేలింది. మొత్తంగా ఆంధ్రప్రదేశ్లో వ్యాపారాలు పుంజుకుంటాయని.. దీంతో పెట్టుబడిదారులకు స్వర్గధామంగా మారొచ్చని ఈ రిపోర్టులో వెల్లడించింది. ఇప్పటికే జూన్ 11న.. అమరావతే తమ ఏకైక రాజధానిగా ఉంటుందని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచే అమరావతి రియల్ ఎస్టేట్ అంశంపై ప్రాధాన్యం సంతరించుకుంది.

### హైదరాబాద్లో ఇలా..

కొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన తర్వాత.. హైదరాబాద్ నగరం మెల్లమెల్లగా అభివృద్ధి చెంది.. రియల్ ఎస్టేట్ ప్రధాన మార్కెట్లలో ఒకటిగా అవతరించింది. అగ్రశ్రేణి రియల్ ఎస్టేట్ హబ్స్లో ముందువరుసలో నిలిచింది. ఇక్కడి ఐటీ రంగం, ఇతర పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నాణ్యమైన పర్యావరణ వ్యవస్థ, గృహ నిర్మాణం, వాణిజ్య భవనాలకు గణనీయమైన డిమాండ్ స్థిరంగా కొనసాగొచ్చని అనరాక్ గ్రూప్ రీసెర్చ్ రీజనల్ డైరెక్టర్ అండ్ హెడ్ ప్రశాంత్ ఠాకుర్ అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ నగరంలో భూముల ధరలు 2021-24 మధ్య గణనీయమైన స్థాయిలో 45 శాతం పెరిగాయని జేఎల్ఎల్ ఇండియా రెసిడెన్షియల్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ రితేశ్ మెహ్తా చెప్పారు. అయితే అమరావతి పునరుజ్జీవంతో ఇక్కడ సవాళ్లు ఎదురవుతాయని.. ఇక్కడి నివాసితులు, వ్యాపారాలు అక్కడి వలస వెళ్లొచ్చని.. ఇది హైదరాబాద్లో తాత్కాలిక దిద్దుబాటుకు దారి తీస్తుందని చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ మార్కెట్లలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు ఎన్ఆర్ఐ ల నుంచే వచ్చాయని.. ఇది అమరావతివైపు వెళ్లే అవకాశాలు ఉన్నాయని మ్యాజిక్బ్రిక్స్ రీసెర్చ్ హెడ్ అభిషేక్ భద్ర అభిప్రాయపడుతున్నారు.

### దొంగలు పడ్డారు

అమరావతి నిర్మాణం కోసం తీసుకొచ్చిన వస్తువులను దొంగలు ఎత్తుకుపోతున్నా ప్రభుత్వం మిన్నకుండి పోయింది. చివరకు రైతులే వాటిని అడ్డుకోవాల్సి వచ్చింది. అలాగే చట్ట ప్రకారం రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలు కూడా నిరంతరం పెండింగ్ పెడుతుండటంతో దానికోసమూ రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చింది. ఇలా ప్రభుత్వం చట్టపరంగా చేయాల్సిన పనులను పక్కనపెట్టేయడం, పట్టించుకు నేవారు లేకపోవడంతో ప్రతిదీ కోర్టు ద్వారానే పరిష్క రించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రికీ వేయనన్ని మొట్టికాయలు హైకోర్టు అప్పటి సీఎం జగన్కు, వైసీపీ ప్రభుత్వానికి వేసింది.
ఏపీలో కూటమి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఇంకా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డిఏ కూటమిలో ఉండటం సానుకూలాంశాలుగా చెబుతున్నారు. దీంతో హైదరాబాద్ నుంచి పెట్టుబడిదారులు.. అమరావతివైపు చూసే అవకాశం ఉందని అంటున్నారు.

### కళ్లన్నీ అమరావతిపైనే..

హైదరాబాద్ను గతంలో ప్రధాన నగరంగా అభివృద్ధి చేయడంలో చంద్రబాబు నాయుడు సక్సెస్ అయ్యారని.. అప్పట్లో ఐటీ సంస్థల్ని, ఫార్మా ఇతర పరిశ్రమల్ని నగరానికి రప్పించారని అన్నారు ప్రశాంత్ ఠాకుర్. అమరావతి రాజధాని నగరంగా అభివృద్ధి చెందితే ఇక్కడ పెట్టుబడులు పెరగొచ్చని.. భూముల ధరలు పెరగడం వల్ల రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుందని చెబుతున్నారు.'రాష్ట్ర విభజనకు ముందే.. చంద్రబాబు నాయుడు రైతుల దగ్గర నుంచి 33 వేల ఎకరాల్ని సేకరించి నగరాన్ని నిర్మించడం ప్రారంభించారు. 2014లో అమరావతిలో భూముల ధరలు ఎకరానికి రూ. 15-20 లక్షల మధ్య ఉండేవి. ఇది 2019లో ప్రభుత్వ మారడానికి ముందు చూస్తే ఎకరానికి రూ. 2.5 కోట్ల వరకు చేరింది.

*విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181*



## పాకిస్థాన్‌ను ఇంటికి పంపిన వరుణుడు




టీ20 వరల్డ్ కప్-2024లో పాకిస్థాన్ కథ లీగ్ స్టేజ్లోనే ముగిసింది. ఆఖరి మ్యాచ్లో ఐర్లాండ్పై గెలిచి, అంతేగాక అదృష్టంతో సూపర్-8కు చేరాలనుకున్న పాకిస్థాన్ ఆశలు ఆవిరయ్యాయి. ఫ్లోరిడాలోని లాడర్హిల్ స్టేడియంలో శుక్రవారం జరగాల్సిన అమెరికా వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో తొలి రౌండ్లోనే పాక్ ఇంటిముఖం పట్టింది. మరోవైపు గ్రూప్-ఏ నుంచి భారత్తో పాటు అమెరికా తదుపరి దశకు అర్హత సాధించింది. ఫ్లోరిడాలో గత కొన్ని రోజులుగానే ప్రతికూల వాతావరణం నెలకొంది. భారీ వర్షాలు కురుస్తుండటంతో అక్కడ జరగాల్సిన మ్యాచ్లపై నిర్వహణపై సందేహాలు పెరిగాయి. అయితే వరుణుడు కరుణిస్తాడనుకున్న పాకిస్థాన్కు చుక్కెదురైంది. వర్షం కారణంగా అమెరికా-ఐర్లాండ్ మ్యాచ్ కనీసం టాస్ పడకుండానే రద్దు అయ్యింది. రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సిన ఉండగా తొలుత టాస్ ఆలస్యం అయ్యింది. ఆ తర్వాత వర్షం ఆగిపోవడంతో మ్యాచ్ నిర్వహణకు మైదాన సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. కానీ మరోసారి వరుణుడు రీఎంట్రి ఇస్తూ మ్యాచ్ను జరగనివ్వలేదు. ఇక పరిస్థితి మెరుగవ్వదని నిర్ణయించిన అంపైర్లు రాత్రి 11 గంటలకు మ్యాచ్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా, ఐర్లాండ్కు చెరో పాయింట్ ఇచ్చారు. దీంతో యూఎస్ఏ ఖాతాలో అయిదు పాయింట్లు చేరాయి. గ్రూప్-ఏలో భారత్ (6 పాయింట్లు) తర్వాత ఆతిథ్య జట్టు రెండో స్థానంలో నిలిచింది. మరోవైపు పాకిస్థాన్ ఆడిన మూడు మ్యాచ్లో కేవలం ఒక్క విజయమే సాధించిన విషయం తెలిసిందే.

# టీమిండియా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్

టీ20 వరల్డ్ కప్లో భారత్ ఆఖరి లీగ్ మ్యాచ్కు రంగం సిద్ధమైంది. ఫ్లోరిడాలోని లాడర్హిల్లో కెనడాతో శనివారం తలపడనుంది. ఇప్పటికే సూపర్-8కు అర్హత సాధించిన టీమిండియా లీగ్ స్టేజ్ను అజేయంగా ముగించాలని పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఈ మెగాటోర్నీలో ఇప్పటివరకు భారత్ ఓటమెరుగని విషయం తెలిసిందే. ఈ ప్రపంచకప్లో భారత్ ఆడిన మూడు మ్యాచ్లు న్యూయార్క్లోని నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలోనే జరిగాయి. ఈ వేదికలోని మందకొడి పిచ్పై భారత బ్యాటర్లు పరుగుల కోసం ఎంతో శ్రమించారు. అయితే లాడర్హిల్లోని బ్రోవార్డ్ స్టేడియం బ్యాటింగ్కు అనుకూలంగా ఉంటుంది. దీంతో టీమిండియా ధనాధన్ బ్యాటింగ్ను కెనడా మ్యాచ్లో చూడొచ్చని అభిమానులు ఎన్నో ఆశలతో ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ఆశలకు వరుణుడు చెక్ పెట్టాలనుకుంటున్నాడు. ఇవాళ జరగనున్న భారత్-కెనడా మ్యాచ్కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఉరుములతో కూడా భారీ వర్షం పడే అవకాశాలు ఉన్నాయని స్థానిక వాతావరణ శాఖ పేర్కొంది. మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి 50 శాతం వర్షం కురిసే ఛాన్సు ఉన్నాయని తెలిపింది. అంతేకాదు, మ్యాచ్ ప్రారంభానికి ముందు కూడా వరుణుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడని హెచ్చరించింది. దీంతో మ్యాచ్ జరగడం దాదాపు అసాధ్యమే! లాడర్హిల్లో శుక్రవారం జరగాల్సిన అమెరికా-ఐర్లాండ్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే.

ఒక వేళ కెనడాతో జరిగే మ్యాచ్ రద్దయినా భారత్కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. ఇప్పటికే ఆరు పాయింట్లతో గ్రూప్-ఏ టేబుల్లో అగ్రస్థానంలో ఉన్న టీమిండియా ఖాతాలో మరో పాయింట్ చేరుతుంది. లీగ్ దశను టాపర్గానే ముగిస్తుంది. మరోవైపు కెనడా మూడు పాయింట్లో మూడో స్థానానికి ఎగబాకి పాకిస్థాన్ను వెనక్కి నెట్టేస్తుంది. ప్రస్తుతం అమెరికా (5), పాకిస్థాన్ (2), కెనడా (2).. భారత్ (6) తర్వాతి స్థానాల్లో ఉన్న విషయం తెలిసిందే.




భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), జైస్వాల్, విరాట్ కోహ్లి, సంజు శాంసన్, రిషభ్ పంత్ , సూర్యకుమార్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, కుల్దీప్, జడేజా, చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్

కెనడా: ఆరోన్ జాన్సన్, నవనీత్, పర్గాత్ సింగ్, నికోలస్ కిర్టన్, శ్రేయస్ మొవ్వ, రవీందర్పాల్ సింగ్, సాద్ బిన్ జఫార్ (కెప్టెన్), కలీమ్, హేలిగర్, జునైద్, గొర్డాన్, రయ్యాన్ పఠాన్, నిఖిల్ దత్తా, రాఘవ్ జోషి, దిల్ప్రీత్.




## రికార్డు విజయంతో న్యూజిలాండ్ బోణీ

టీ20 వరల్డ్ కప్-2024లో న్యూజిలాండ్ రికార్డు విజయంతో బోణీ కొట్టింది. ట్రినిడాడ్ వేదికగా ఉగాండతో జరిగిన మ్యాచ్లో తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన న్యూజిలాండ్ నామమాత్రపు మ్యాచ్లో ఆల్రౌండ్ షోతో సత్తాచాటింది. మొదట బంతితో, తర్వాత బ్యాటుతో రికార్డులు సృష్టించింది. న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి మొదట ఉగాండ 18.4 ఓవర్లలో 40 పరుగులకు ఆలౌటైంది. కెన్నెత్ వైస్వా (11; 18 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. మిగిలిన బ్యాటర్లందరూ సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. సౌథి (3/4) మూడు, బౌల్ట్ (2/7) శాంట్నర్ (2/8), రచిన్ రవీంద్ర (2/9) తలో రెండు వికెట్లతో సత్తాచాటారు. బంతితో మెరిసిన న్యూజిలాండ్ ఈ క్రమంలో అరుదైన ఘనత సాధించింది. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు కట్టడిచేసిన మూడో జట్టుగా రికార్డు నెలకొల్పింది. ఈ జాబితాలో వెస్టిండీస్, శ్రీలంక తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. 2024లో ఉగాండను విండీస్ 39 పరుగులకు, 2014లో నెదర్లాండ్స్ను లంక 39 పరుగులకు ఆలౌట్ చేసింది. కాగా, అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 5.2 ఓవర్లలో వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఈ క్రమంలో కివీస్ మరికొన్ని రికార్డులు బద్దలుకొట్టింది. టీ20 వరల్డ్ కప్లో బంతుల పరంగా అత్యంత వేగంగా లక్ష్యాన్ని సాధించిన మూడో జట్టుగా న్యూజిలాండ్ రికార్డు సృష్టించింది. 88 బంతులు మిగిలుండగానే టార్గెట్ను ఛేదించింది. ఈ రికార్డు జాబితాలో కివీస్ కంటే ముందు ఇంగ్లండ్ (101 బంతులు, ఒమన్పై-2024), శ్రీలంక (90 బంతులు, నెదర్లాండ్స్పై- 2014) ఉన్నాయి. ఇక టీ20ల్లో ఓవరాల్గా బంతుల పరంగా న్యూజిలాండ్కు ఇదే అత్యంత భారీ విజయం. అంతకుముందు 2007లో కెన్యాపై 74 బంతులు మిగిలుండగానే గెలిచిన రికార్డు అత్యుత్తమంగా ఉండేది.

## బాబర్ స్వార్థమే పాకిస్థాన్ కొంపముంచింది

### మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది



పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్పై ఆ దేశ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతని స్వార్థమే పాకిస్థాన్ జట్టును నాశనం చేసిందని మండిపడ్డాడు. బాబర్ ఆజామ్ చెత్త కెప్టెన్సీ కారణంగానే పాకిస్థాన్ టీ20 ప్రపంచకప్ 2024లో దారుణంగా విఫలమైందని, గ్రూప్ దశలోనే ఇంటి దారిపట్టిందని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పసికూన అమెరికా, చిరకాల ప్రత్యర్థి భారత్తో జరిగిన మ్యాచ్లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. కెనడాపై విజయం సాధించినా.. అమెరికా వర్సెస్ ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఐదు పాయింట్స్ సాధించిన అమెరికా, పాకిస్థాన్ను వెనక్కి నెట్టి సూపర్-8కు అర్హత సాధించింది. లీగ్ దశలోనే పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించడంపై ఆ దేశ మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే షాహిద్ అఫ్రిది.. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా బాబర్ ఆజామ్పై మండిపడ్డాడు. షాహిన్ షా అఫ్రిది నుంచి బాబర్ ఆజామ్ కెప్టెన్సీ బాధ్యతలను స్వీకరించాల్సింది కాదని అభిప్రాయపడ్డాడు. అతన్నే కెప్టెన్ కొనసాగించాలని చెప్పి మద్దతుగా నిలిచి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని చెప్పాడు. 'పాకిస్థాన్ కెప్టెన్సీ మార్పు విషయంలో బాబర్ ఆజామ్ తప్పు చేశాడు. వన్డే ప్రపంచకప్ వైఫల్యం అనంతరం కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న అతను మళ్లీ సారథ్య బాధ్యతలు స్వీకరించాల్సింది కాదు.

## గంభీర్ అర్హుడే.. కానీ ఓ సమస్య : కుంబ్లే

టీమిండియా కొత్త కోచ్ పదవి ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ కొనసాగుతానే ఉంది. ఈ పదవికి బీసీసీఐ దరఖాస్తుల కోరినప్పటి నుంచి రోజుకో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకుంటాడని ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ దానిపై స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే ఇటీవల గంభీర్.. కోచ్ పదవికి మించిన మరో అరుదైన గౌరవం ఉండదని పేర్కొనడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చేసింది. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకోనున్నట్లు ఫిక్స్ అయ్యారు. అయితే ద్రవిడ్కు వారసుడిగా గంభీర్ సరైనోడే అని, కానీ కోచ్ పదవిలో కొన్ని సవాళ్లు ఉంటాయని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ జట్టు, భారత జట్టు కోచ్ పదవి ఒకటి కాదని అన్నాడు. గంభీర్ కుదురుకోవడానికి సమయం ఇవ్వాలని తెలిపాడు. వర్తమానంతో పాటు భవిష్యత్తును





దృష్టిలో పెట్టుకొని జట్టును సిద్ధం చేయాలని సూచించాడు. రాహుల్ ద్రవిడ్ కోచ్ పాత్రను అద్భుతంగా పోషించాడు. వరల్డ్ కప్తో అతనికి గొప్ప ముగింపు దక్కాలని ఆశిస్తున్నా. అయితే మనం ఓ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎంతో మంది సీనియర్ ప్లేయర్లు తమ కెరీర్ ముగింపుకు వచ్చారు. ఈ పరివర్తన కాలంలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో నాణ్యత తగ్గకుండా ఉండటానికి జట్టులో సరైన ఆటగాళ్లు అవసరం. వాళ్లను ఎంపిక చేసి జట్టును అదే జోరులో కొనసాగించాలి. గౌతమ్ గంభీర్ తన బాధ్యతలను చక్కగా నిర్వర్తించగలడు. గంభీర్కు ఆ సామర్థ్యం ఉంది. కానీ అతనికి కాస్త సమయాన్ని ఇవ్వాలి. గంభీర్ టీమ్ను నడిపించిన విధానాన్ని చూశాం. అయితే ఫ్రాంచైజీ క్రికెట్ భారత జట్టు భిన్నమైనది. గంభీర్ కోచ్ పదవి చేపడితే అతడు వర్తమానం గురించే కాకుండా భారత క్రికెట్ భవిష్యత్ గురించి కూడా ఆలోచిస్తాడు. కాగా, భారత జట్టుకు ఆడే అర్హత కలిగి ఉన్న ఆటగాళ్లను ఎంపిక చేయాలి. ఈ విషయంలో ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకోవాలి" అని అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత ద్రవిడ్ కోచ్ బాధ్యతలకు గుడ్బై పలకనున్న విషయం తెలిసిందే.

## అమెరికా.. డబుల్ జాక్‌పాట్




టీ20 వరల్డ్ కప్-2024లో ఆతిథ్య జట్టు అమెరికా సూపర్-8కు అర్హత సాధించింది. గ్రూప్-ఏలో ఉన్న యూఎస్ఏ అయిదు పాయింట్లు, +0.127 నెట్రన్రేటుతో తదుపరి దశకు క్వాలిఫై అయ్యింది. బలమైన జట్టు పాకిస్థాన్ను వెనక్కి నెట్టి కప్ వేటలో ముందడుగు వేసింది. ఐర్లాండ్తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో భారత్తో పాటు అధికారికంగా సూపర్-8లో అడుగుపెట్టింది. లాడర్హిల్లో శుక్రవారం జరగాల్సిన ఐర్లాండ్ మ్యాచ్కు వరుణుడు ఆటంకం కలిగించాడు. మ్యాచ్ సజావుగా సాగడానికి మైదాన సిబ్బంది ఎంత ప్రయత్నించినా కుదరలేదు.మ్యాచ్ను రద్దు చేస్తూ అంపైర్లు ప్రకటించారు. అమెరికా, ఐర్లాండ్కు చెరో పాయింట్ కేటాయించారు. దీంతో అమెరికా ఖాతాలో అయిదు పాయింట్లు చేరాయి. మరోవైపు ఐర్లాండ్తో ఆదివారం జరగాల్సిన మ్యాచ్లో పాకిస్థాన్ గెలిచినా గరిష్టంగా నాలుగు పాయింట్లకే చేరుతుంది.ఆతిథ్య జట్టు పాయింట్లను అధిగమించడానికే ఎలాంటి అవకాశం లేకపోవడంతో పాకిస్థాన్ ఇంటికి, అమెరికా ముందుకు వెళ్లింది. అయితే ఈ నేపథ్యంలో అమెరికా చరిత్ర సృష్టించింది. టీ20 వరల్డ్ కప్లో సూపర్ స్టేజ్కు అర్హత సాధించిన ఏడో అసోసియేట్ టీమ్గా యూఎస్ఏ రికార్డు సృష్టించింది. అంతకుముందు ఐర్లాండ్ (2009), నెదర్లాండ్స్ (2014), అఫ్గానిస్థాన్ (2016), నమీబియా (2021), స్కాట్లాండ్ (2021), నెదర్లాండ్స్ (2022) సూపర్ పోరులకు క్వాలిఫై అయ్యాయి. కాగా, ఉత్కంఠ పోరులో కెనడాపై గెలుపు, సూపర్ ఓవర్లో పాక్పై సంచలన విజయం నమోదు చేసి సూపర్-8కు చేరుకున్న అమెరికాకు జాక్పాట్ తగిలింది. వచ్చే టీ20 వరల్డ్ కప్-2026కు యూఎస్ఏ అర్హత సాధించింది. ప్రస్తుత ప్రపంచకప్లో సూపర్-8కు చేరుకున్న జట్లు వచ్చే పొట్టి కప్కు నేరుగా క్వాలిఫై అవుతాయి. ఈ సూపర్-8 జట్లతో పాటు ఆతిథ్య జట్లు కూడా అర్హత సాధిస్తాయి. 2026 టీ20 కప్కు భారత్, శ్రీలంక ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తుంది. దీంతో ప్రస్తుతం లంక గ్రూప్ స్టేజ్లోనే నిష్క్రమించినప్పటికీ వచ్చే మెగాటోర్నీలో ఆతిథ్య దేశంగా నేరుగా క్వాలిఫై అయ్యింది.

# ఒక్క పరుగుతో సౌతాఫ్రికా విజయం సాధించింది

కింగ్స్టన్ వేదికగా ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్లో నేపాల్పై దక్షిణాఫ్రికా ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవరల్లో ఏడు వికెట్లకు 115 పరుగులు చేసింది. ఓపెనర్ రీజా హెండ్రిక్స్ (43; 49 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ట్రిస్టన్ స్టబ్స్ (27 నాటౌట్; 18 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) దూకుడుగా ఆడాడు. కుశాల్ (4/19) నాలుగు, దీపేంద్ర సింగ్ (3/21) మూడు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో నేపాల్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 114 పరుగులు చేసింది. ఓపెనర్ ఆసిఫ్ షేక్ (42; 49 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), అనిల్ సా (27; 24 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) పోరాడారు. షంసీ (4/19) నాలుగు వికెట్లతో సత్తాచాటాడు. నేపాల్ విజయానికి ఆఖరి బంతికి రెండు పరుగులు అవసరమవ్వగా గుల్షాన్ ఝా (6; 6 బంతుల్లో, 1 ఫోర్) రనౌటవ్వడంతో దక్షిణాఫ్రికా ఊపిరిపీల్చుకుంది. అయితే ఒక్క పరుగుల స్వల్ప తేడాతో గెలిచిన దక్షిణాఫ్రికా పలు రికార్డులు బద్దలకొట్టింది. టీ20ల్లో ఒక్క పరుగు తేడాతో అత్యధిక సార్లు విజయం సాధించిన జట్టుగా సౌతాఫ్రికా చరిత్రకెక్కింది. పొట్టి ఫార్మాట్లో సఫారీ సేన ఏకంగా అయిదు సార్లు ఒక్క పరుగుతో గట్టెక్కింది. ఇంగ్లండ్, భారత్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెన్యా రెండు సార్లు ఒక్క పరుగు తేడాతో విజయతీరాలకు చేరాయి. ఇక టీ20 వరల్డ్ కప్లో ఒక్క పరుగుతో అత్యధిక సార్లు గెలిచిన జట్టు కూడా సౌతాఫ్రికానే. అయితే ఈ రికార్డు భారత్తో సమంగా పంచుకుంది. టీ20 ప్రపంచకప్లో భారత్, దక్షిణాఫ్రికా రెండు సార్లు




ఒక్క పరుగుతో ఊపిరిపీల్చుకున్నాయి. ఇవాళ నేపాల్తో, 2009లో న్యూజిలాండ్పై సౌతాఫ్రికా పరుగు తేడాతో గెలిచింది. 2012లో దక్షిణాఫ్రికాపై, 2016లో బంగ్లాదేశ్పై భారత్ వన్ రన్తో నెగ్గింది. కాగా, సఫారీ సేన మరో రికార్డును సాధించింది. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో తక్కువ స్కోరును డిఫెండ్ చేసిన జట్టుగా సౌతాఫ్రికా రెండో సారి నిలిచింది. ఇటీవల బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో 114 పరుగులను, నేపాల్పై 116 స్కోరును కాపాడుకుంది. పొట్టి కప్లో విజయవంతమైన తక్కువ స్కోరులు ఇవే!

## టీ20 క్రికెట్ చరిత్రలో చెత్త రికార్డు

టీ20 క్రికెట్ అంటే సాధారణంగా అందరూ కోరుకునేది ధనాధన్ బ్యాటింగ్. బ్యాటర్ల విధ్వంసంతో స్టాండ్స్లోని ప్రేక్షకులు ఫీల్డర్లుగా మారిపోతే... ఆ అనుభూతి వేరుగా ఉంటుంది. అందుకే పొట్టి ఫార్మాట్లో ఎక్కువగా ఫ్లాట్ పిచ్ సిద్ధం చేస్తుంటారు. ఇక కొందరు అభిమానులు మాత్రం టీ20ల్లోనూ బ్యాటుకు బంతికి సమానమైన పోటీ ఉండాలని భావిస్తుంటారు. అప్పుడే అసలు మజా వస్తుందని అంటుంటారు. బ్యాటింగ్-బౌలింగ్కు సమానంగా అనుకూలించే పిచ్లపై 160 స్కోరు కూడా ఉత్కంఠ పోరుగా సాగుతుంటుంది. ప్రతి బౌలర్ కూడా పిచ్ నుంచి ఆశించేది ఇదే. కానీ బ్యాటర్లపై బౌలర్లు ఆధిపత్యం చెలాయించేలా పిచ్ ఉంటే.. టీ20 ఫార్మాట్ రుచినే పోతుంది. ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్లో అదే పరిస్థితి నెలకొంది. తొలిసారి ప్రపంచకప్కు ఆతిథ్యం ఇచ్చిన అమెరికాలో డ్రాప్ఇన్ పిచ్లు పేలవమైన రికార్డులకు వేదికగా మారింది. 110+ స్కోరే కొండంత లక్ష్యంగా దిగ్గజ బ్యాటర్లకే మారిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే అమెరికాలో లీగ్ దశ మ్యాచ్లు మాత్రమే జరగనున్నాయి. సూపర్-8 నుంచి మెగా టోర్నీ ఫైనల్ వరకు వెస్టిండీస్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే విండీస్లోని పిచ్లు కూడా స్లోగానే ఉన్నాయి. కరేబియన్ దీవుల్లో జరిగిన లీగ్ స్టేజ్ మ్యాచ్లో కూడా స్వల్ప స్కోరులే నమోదయ్యాయి. దీంతో ప్రస్తుతం టీ20 ప్రపంచకప్లో ఇప్పటికీ 29 మ్యాచ్లే అయినప్పటికీ కోరుకోని రికార్డు నమోదైంది. 100 కంటే తక్కువ స్కోర్లు అత్యధికసార్లు నమోదైన టీ20 వరల్డ్ కప్గా '2024 ప్రపంచకప్' రికార్డు సృష్టించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు తొమ్మిది సార్లు 100 కంటే తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. ఇందులో ప్రత్యర్థి జట్లను అఫ్గానిస్థాన్ మూడు సార్లు సెంచరీ కొట్టకుండా కట్టడి చేయడం విశేషం. ఉగాండను 58 పరుగులకు, న్యూజిలాండ్ను 75, పపువా న్యూ గినియాను 95 పరుగులకే ఆలౌట్ చేసింది. అంతకుముందు 100 కంటే తక్కువ స్కోర్లు నమోదైన టీ20 వరల్డ్ కప్పుగా 2014, 2021 టోర్నీలు నిలిచాయి.



## కోహ్లీ కంటే మా తమ్ముడు ఎంతో నయం : కమ్రాన్ అక్మల్

పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కంటే తన తమ్ముడు ఉమర్ అక్మల్ ఎంతో నయమని అభిప్రాయపడ్డాడు. టీ20 ప్రపంచకప్ 2024లో కోహ్లి కంటే ఉమర్ అక్మల్కే మెరుగైన రికార్డు ఉందని చెప్పాడు. వ్యక్తిగత స్కోర్తో పాటు స్ట్రైక్రేట్ విషయాల్లో కూడా కోహ్లి కంటే ఉమర్ అక్మల్ రికార్డ్స్ మెరుగ్గా ఉన్నాయని తెలిపాడు. పాకిస్థాన్కు చెందిన ఓ న్యూస్ ఛానెల్తో మాట్లాడిన కమ్రాన్ అక్మల్.. కోహ్లి టీ20 ప్రపంచకప్ రికార్డ్స్ను ప్రస్తావిస్తూ తన తమ్ముడి గణంకాలతో పోల్చాడు. ఇటీవలే టీ20 ప్రపంచకప్ టోర్నీలకు సంబంధించిన గణంకాలను చూశాను. నా సోదరుడు ఉమర్ అక్మల్ రికార్డ్స్ కోహ్లి కంటే మెరుగ్గా ఉన్నాయి. బ్యాటింగ్ ప్రదర్శనలో ఉమర్ అక్మల్.. కోహ్లికి దరిదాపుల్లో కూడా రాడు. కానీ స్ట్రైక్రేట్, వ్యక్తిగత స్కోర్ విషయాల్లో కోహ్లి కంటే ఉమర్ అక్మల్ గణంకాలు మెరుగ్గా ఉన్నాయి.'అని తెలిపాడు. విరాట్ కోహ్లి ఇప్పటి వరకు 30 టీ20 ప్రపంచకప్ మ్యాచ్లో 67.41 సగటు, 130.52 స్ట్రైక్రేట్తో 1146 పరుగులు చేశాడు. అయితే ఉమర్ అక్మల్ టీ20 ప్రపంచకప్ స్ట్రైక్ రేట్ 132.43గా ఉంది. కోహ్లి వ్యక్తిగత స్కోర్ 83 నాటౌట్ కాగా.. ఉమర్ అక్మల్ హయ్యెస్ట్ స్కోర్ 94. పాకిస్థాన్ జట్టుపై విరాట్ కోహ్లికి మెరుగైన రికార్డు ఉంది. ఆ జట్టుపై అతను వరుసగా 78 నాటౌట్, 36 నాటౌట్, 57, 82 నాటౌట్తో రాణించాడు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
ఆదివారం
16 జూన్ 2024



# సూర్య సినిమా

## జూన్ 21న ఉపేంద్ర ఏ ట్రైలర్ లాంచ్

ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై స్టార్ హీరో ఉపేంద్ర నటించిన ఏ(%ూా%) చిత్రం తెలుగులో 4కేలో గ్రాండ్ రీరిలీజ్‌కు ముస్తాబు అవుతుంది. జూన్ 21వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో రీరిలీజ్ చేస్తున్న సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు నిర్మాతలు.



ఈ వేడుకలో చిత్ర హీరో ఉపేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చందు ఎంటర్ టైన్మెంట్ స్థాపకులు లింగం యాదవ్ మాట్లాడుతూ.. ముందుగా రీరిలీజ్ చిత్రాలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ఛత్రపతి, యోగి లాంటి బ్లాక్ బస్టర్ మూవీలను రీరిలీజ్ చేశామని, ఈ సందర్భంగా ఉపేంద్ర నటించిన ఏ సినిమాను సైతం రీరిలీజ్ చేయాలనే సంకల్పం ఎప్పటి నుంచో ఉందని పేర్కొన్నారు. ఏ చిత్రం అంటే తనకు ఎప్పటి నుంచో చాలా ఇష్టమని లింగం యాదవ్ వెల్లడించారు. మూవీ కోసం బెంగళూరు వెళ్లి హీరో ఉపేంద్రను కలిసినప్పుడు ఆయన స్పందించిన తీరు అభిమాని అయిపోయానని చెప్పారు. అడిగిన వెంటనే దేవుడిలా వరం ఇచ్చారని ఉపేంద్ర గొప్పతనాన్ని కొనియాడారు. ఇక ఏ చిత్రాన్ని జూన్ 21 థియేటర్లో చూసి ఎంజాయ్ చేయండి అని పేర్కొన్నారు. నిర్మాత సైదులు మాట్లాడుతూ.. లింగం యాదవ్ ఈ సినిమా గురించి చెప్పినప్పుడు వెంటనే హీరో ఉపేంద్రను కలువడానిక బెంగళూరు వెళ్లి అన్ని రైట్స్ తీసుకున్నామని తెలిపారు. అడిగిన వెంటనే ఆయన స్పందించిన తీరు చూసి ఆశ్చర్యం వేసిందని ఆయన మంచితనం ఏంటో ఆరోజు తెలిసిందని నిర్మాత సైదులు చెప్పారు. ఈ సినిమా కోసం ఒక బైట్ ఇవ్వండి సర్ అంటే ఏకంగా హైదరాబాద్‌కే వచ్చి స్వయంగా మాట్లాడుతా అని చెప్పడం ఆశ్యర్యం వేసిందని అన్నారు. జూన్ 21 విడుదల కాబోతున్న ఏ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## 'రారాజా' టీజర్



సుగి విజయ్, మౌనిక సుమగులూరి హీరో హీరోయిన్స్‌గా నటించిన చిత్రం రా రాజా. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ పై బి. శివప్రసాద్ స్వీయా నిర్మాణ దర్శకత్వం వహించారు. తాజాగా హీరో అల్లరి నరేష్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. నిమిషన్నర నిడివి గల టీజర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. క్యారెక్టర్ ని చూపించకుండా, ఒక్క డైలాగ్ కూడా లేకుండా కట్ చేసిన ఈ ట్రైలర్ హారర్ సస్పెన్స్ ఎలిమెంట్స్ తో టెర్రిఫిక్ అనిపించింది. విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా వున్నాయి. దర్శకుడి కాన్సెప్ట్, టేకింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మొత్తనికి టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. టీజర్ లాంచ్ సందర్భంగా హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ పై శివప్రసాద్ దర్శకత్వం వహించిన రారాజా సినిమా టీజర్ ని లాంచ్ చేయడం ఆనందంగా వుంది .డైరెక్టర్ కథ చెబుతున్నంత సేపు చాల ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. ఇందులో నేను చాల ఎగ్జైట్మెంట్ గా ఫీల్ అయ్యే విషయం ఏంటంటే దీనిలో నటించిన ఇరవై నాలుగు క్యారెక్టర్స్ ఎవరి ఫేస్ లు కనిపించకపోవడం. అదే విషయం డైరెక్టర్ ని అడిగితే చూస్తున్నంత సేపు ఏ ఆడియన్ కూడా ఎంగేజ్ మిస్ అవ్వడు, వింటున్నంత సేపు మీరు ఎలా ఫీల్ అయ్యారో అలాగే ప్రతి ఒక్కరూ ఫీల్ అవుతారు అని చెప్పారు. %ూా.×% జనరేషన్ లో కూడా అసలు మొహాలు కనిపించకుండా సినిమా ఎలా తీశారు..ఆ ఒక్క రీజన్ కోసం అయినా త్వరగా చూడాలని ..సినిమా విడుదల కోసం ఎదురు చూస్తున్నాను. ఈ సినిమా కచ్చితంగా ట్రెండ్ సెట్ చేస్తుందని నాకు అనిపిస్తోంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' చెప్పారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తుండగా రాహుల్ శ్రీవాత్సవ్ డీవోపీగా పని చేస్తున్నారు. ఉప్పు మారుతి ఎడిటర్ కాగ, రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ నందు మాస్టర్.

## 'భలే ఉన్నాడే' సెకెండ్ సింగిల్



యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైనఈ సినిమా ఫస్ట్, ఫస్ట్ సింగిల్, టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ భలే ఉన్నాడే సెకండ్ సింగిల్ సెట్ అవుతుందా పెయిరు సాంగ్ ని విడుదల చేశారు. సక్సెస్ ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్‌ని మ్యాజికల్ మెలోడీగా కంపోజ్ చేశారు. కపిల్ కపిలన్ ప్లజెంట్ వోకల్స్ తో సాంగ్‌కి మరింత ఫీల్ గుడ్ వైబ్‌ని యాడ్ చేశారు. కృష్ణకాంత్ రాసిన లిరిక్స్ ఎట్రాక్టివ్, మీనింగ్ ఫుల్‌గా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్‌ని యూనిక్‌గా ప్రజెంట్ చేసిన విధానం క్యూరియాసిటీని పెంచింది. నగేష్ బానెల్లా ఈ చిత్రానికి డీవోపీగా పని చేస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివ కుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. బి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## ఆదిత్యకు 'లగ్గం' ఆడియో రైట్స్

సుభిషి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల రచన – దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే సంబురాన్ని, విందుని, చిందుని, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది కల్చరర్ ఫ్యామిలీ డ్రామా ప్రతి ఒక్కరు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు, కొత్త ఎక్స్పీరియన్స్ కళ్ళముందు ఉంచే ఈ చిత్రం కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుందని నట కిరిటి రాజేంద్రప్రసాద్‌గారు తెలిపారు. షూటింగ్ పూర్తి చేసుకొని శర వేగంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్న లగ్గం సినిమా పాటలు విడుదలకు సిద్దంగా ఉన్నాయి. ఈ సినిమాకి చరణ్ అర్జున్ సంగీతం అందించారు. ప్రముఖ ఆడియో కంపెనీ అయిన ఆదిత్య మ్యూజిక్ సంస్థ లగ్గం ఆడియో రైట్స్ ను ఫ్యాన్సీ రేటుకు సొంతం చేసుకోవడం విశేషం.



## సరిపోదా శనివారం థంపింగ్ ఫస్ట్ సింగిల్

నేచురల్ స్టార్ నాని తన సినిమాలకు స్టోరీల పట్ల ఎంత శ్రద్ధ చూపిస్తారో మ్యూజిక్ పట్ల కూడా అంతే శ్రద్ధ చూపించే యాక్టర్. ఇన్ఫాక్ట్, తన కాంటెంపోరరీ ల కంటే ఎక్కువ మ్యూజికల్ హిట్స్ నానికి వున్నాయి. నాని, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో మరో పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోదా శనివారంతో వస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో మ్యాసివ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. ఈ యూనిక్ అడ్రినలిన్ అడ్వంచర్ కి జేక్స్ బెజోయ్ సంగీతం అందించారు.

మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేశారు. ఫస్ట్ సింగిల్ గరం గరం లిరికల్ వీడియోను లాంచ్ చేశారు. ఇది కొన్ని ఇంటెన్స్ బీట్స్ ఉన్న బ్యాంగ్ రాకింగ్ నంబర్. విశాల్ దల్దానీ ఈ పాటను అద్భుతంగా పాడారు. అతని డైనమిక్ వాయిస్ లిజనర్స్‌ని ఉర్రూతలూగిస్తుంది. సహపతి భరద్వాజ్ పాత్రుడు లిరిక్స్ నాని ఫెరోషియస్ క్యారెక్టర్ ని డిఫైన్ చేస్తోంది. యాక్షన్‌తో కూడిన క్యారెక్టర్ గురించి పాటలో పెర్ఫె స్ట్‌గా ప్రజెంట్ చేశారు. నాని కంప్లీట్ ఇం టెన్స్‌గా కనిపించారు. ఆర్ట్ వర్క్ ఎడిషనల్ ఎట్రాక్షన్. ఈ పాట ఇన్స్టంట్ హిట్. మ్యూజిక్ ప్రమోషన్‌లకు పెర్ఫెక్ట్ బిజినింగ్ . ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఎస్జే సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి డివోపీగా పని చేస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



## ఆగస్టు 15న 'డబుల్ ఇస్మార్ట్'

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్‌తో తిరిగి వస్తున్నారు. మేకర్స్ ఈరోజు సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చారు. డబుల్ ఇస్మార్ట్ ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. సినిమా విడుదలకు ఇండిపెండెన్స్ డే పెర్ఫెక్ట్ టైమ్. గురువారం సెలవు కాగా, సోమవారం (రక్షాబంధన్) మరో హాలీ డే కూడా సినిమాకు కలిసిరానుంది. పవర్ ఫుల్ రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ పవర్-ప్యాక్డ్ అవతార్‌లో విభూతి ధరించి కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో ఒక శివలింగం, కాగడ ని చూడవచ్చు.

ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసిన మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో ముందుకు వస్తారు. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ప్రీక్వెల్‌కి డబుల్ ఇస్మార్ట్ సినిమా డబుల్ మ్యాడ్ నెస్ తో ఉండబోతుంది. పూరి జగన్నాధ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. రామ్ డబుల్ ఇస్మార్ట్‌ని డబుల్ స్కిల్స్ తో అదరగొట్టారు. సంజయ్ దత్ విలన్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని జియానెలి సినిమాటోగ్రాఫర్‌లు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాధ్, ఛార్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.



## అందాల సర్కార్

బెంగాలీ ముద్దుగుమ్మ మధుమిత సర్కార్ మరోసారి సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్ కి కన్నుల విందు చేసింది. మెరిసే ఔట్ ఫిట్ లో నడుము అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో చేసిన ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ తెగ ఫిదా అవుతున్నారు. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నిరూపితం అయ్యింది అంటూ ఈ ఫోటోలను చూసిన వారు కామెంట్స్ చేస్తున్నారు. టీవీ షో లు మరియు సినిమాలతో ఇప్పటికే ఉత్తారది ప్రేక్షకులను మెప్పించిన ఈ అమ్మడు భవిష్యత్తులో సౌత్ లో ఆకట్టుకోవాలని కోరుకుంటున్నారు. బెంగాలీ లో వరుసగా సినిమాలు చేయడం ద్వారా మంచి గుర్తింపు దక్కించుకుంది. టీవీ షో ల్లో ఈ అమ్మడు చేసే సందడి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి పోటీ అన్నట్లుగా నిలుస్తుంది. ఈ మధ్య కాలంలో వరుసగా ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియోల కారణంగా సౌత్ లో కూడా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈమె బుల్లి తెర షో లు కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్నాయి.



## ప్రణయగోదారి ఫస్ట్ లుక్

డిఫరెంట్ కంటెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అవుతున్నారు నూతన దర్శకనిర్మాతలు. ఎప్పటికప్పుడు ఆడియన్స్ టేస్ట్ తెలుసుకుంటూ వెండితెరపై సరికొత్తగా కథలను ఆవిష్కరిస్తున్నారు. అలాంటి ఓ సినిమానే ప్రణయగోదారి. ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రముఖ కమీడియన్ అలీ ఫ్యామిలీ నుంచి వచ్చిన నటుడు సదన్ హీరోగా నటిస్తున్నాడు. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తోంది.

పిఎల్‌వి క్రియేషన్స్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా పారమళ్ళ లింగయ్య ఈ 'ప్రణయగోదారి' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేస్తు మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ ఫస్ట్



లుక్ లాంచ్ చేశారు. తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదగా ఈ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అదేవిధంగా పిఎల్‌వి క్రియేషన్స్ బ్యానర్ లోగో కూడా లాంచ్ చేశారు మంత్రి. ఈ పోస్టర్స్ రిలీజ్ చేసిన అనంతరం చిత్ర యూనిట్ మొత్తాన్ని అభినందించారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి సభ్యులు సురేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ప్రణయగోదారి పోస్టర్ చూస్తుంటే ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతోందని చెప్పడమే గాక.. అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. తాజాగా విడుదల చేసిన ఈ పోస్టర్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకులకు డిఫరెంట్ అనుభూతి కలిగించే కథతో వస్తోందని అర్థమవుతోంది. టైటిల్‌కి తగ్గట్టుగా నాచురల్ లొకేషన్స్ లో సీన్స్ చిత్రీకరించారని తెలుస్తోంది. పోస్టర్‌లో గోదారి అందాలు, అక్కడి ప్రజల జీవన విధానాలు ప్రస్ఫుటం అవుతున్నాయి. నది ఒడ్డున హీరో హీరోయిన్ సైకిల్ పై ప్రయాణం చేస్తూ కనిపిస్తుండటం యువతను ఆకర్షించే పాయింట్ అని చెప్పుకోవాలి. మొత్తంగా అయితే ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే జనం దృష్టిని లాగేశారు మేకర్స్.

## "రాజధాని రౌడీ" సక్సెస్ మీట్

"కేజీఎఫ్" రెండు సినిమాల తర్వాత పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్నారు కన్నడ స్టార్ హీరో యష్. ఆయన తాజాగా "రాజధాని రౌడీ" సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చి మరో సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రాన్ని సంతోష్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై నిర్మాత సంతోష్ కుమార్ నిర్మించారు. షీనా హీరోయిన్ గా నటించింది. కేవీ రాజు దర్శకత్వం వహించారు. "రాజధాని రౌడీ" సినిమా ఇటీవలే రిలీజై అన్ని కేంద్రాల



నుంచి సూపర్ హిట్ టాక్ తో ప్రదర్శింపబడుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో చిత్ర సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు టి. ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నైజాం డిస్ట్రిబ్యూటర్ సంజీవి, పీఆర్ఓ చందు రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ – మా "రాజధాని రౌడీ" సినిమాకు అన్ని థియేటర్స్ నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. నైజాంలో 94 థియేటర్స్ లో రిలీజ్ చేశాం. హైదరాబాద్ తో పాటు బీ, సీ సెంటర్స్ లో కలెక్షన్స్ బాగున్నాయి. నేను ఈ సినిమా తీసుకున్నప్పుడే యష్ గారికి చెప్పాను బాగా రిలీజ్ చేస్తానని. ఒక సినిమా వంద కోట్ల రూపాయల బడ్జెట్ తో తీసి 50 కోట్లు ఆదాయం వస్తే ఆ సినిమా లాస్ కిందే లెక్క. కానీ మా "రాజధాని రౌడీ" సినిమా మేము పెట్టిన పెట్టుబడికి వచ్చే కలెక్షన్స్ తో చూస్తే హ్యాపీగా ఉన్నాం. సినిమా రిలీజ్ టైమ్ లో క్యూబ్, యూఎఫ్ఓ ల నుంచి కొన్ని ఇబ్బందులు వచ్చినప్పుడు నిర్మాతలు టి. ప్రసన్నకుమార్, రామసత్యనారాయణ గారు హెల్ప్ చేశారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ జర్నీలో పీఆర్ఓ చందు రమేష్ బాగా సపోర్ట్ చేశారు. "రాజధాని రౌడీ" సినిమాకు ప్రేక్షకుల ఆదరణ మరింత దక్కుతుందని ఆశిస్తున్నాం అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.